ర్వ గ్రంథములు
రావుబహద్దూరు కందుకూరి వీరేశ
లింగారి గొప్ప పుస్తకములు
మచరిత్ర రు 3 0-0
ధకవుల చరిత్ర రు 3 0 0
నములు, నాటకములు వచనగ్రంథ
వపయోగించు కరలు నీతిసంద
వ్యాసములు, జీవచరిత్రలు సాహిత్య
శాస్త్రములు పంతులుగారి వెంకు
యన్ వెంకటరత్నం హాతకారిణీ
వ్యాదరి రాజమండ్రి

ఆంధ్రపత్రిక

317071

ASTROLOGY :
WHY GROPING IN THE DARK when prof D Bir the great astro oger of Calcutta is back again at your ervice Have your prob ems about Health Mar rige Service bright and dark days for bu iness etc etc olved through him One year reading detailed Rs 7 replies to 5 questions Rs 3/
Send date and time of birth or time of writing the letter.
Prof D BIR Palmist and Astro oger
3 Mangoe Lane Calcutta

e Andhra Patrika, Madras. } Regd No M 1118 Vol 35 No 42 FRIDAY 14th MAY 1948 వెల ఒక అణా { Founder:K Nageswara Rao

శుక్రవారం అర్ధరాత్రి పాలస్తీనాపై బ్రిటిష్ ప్రాజాపత్యానికిస్వస్తి

తాత్కాలిక పాలకవర్గ స్థాపనకు ఉభయపక్షాల ప్రాతికూల్యం

స్వతంత్రరాజ్యనిర్మాణమునకు యూదుల ప్రయత్నం: పూర్తి ఆక్రమణకు అరబ్ సన్నాహాలు

లేక్‌సక్సెస్, మే 12: పాలస్తీనాను తాత్కాలికంగా ఐక్యరాజ్యసమితి పరిపాలించవలెనని సమితి రాజకీయ సంఘంలో చేయబడిన ప్రతిపాదనను, అరబ్బులు, యూదులు, ఇరువురూ ఈ వేళ తోసివేశారు.

దండయాత్రకు ఈజిప్టు సన్నాహాలు

కైరో, మే 12: సమరమువచ్చిన వెంటనే, ఈజిప్టును 'శత్రువుల ముట్టడిలో నున్న దేశము'గా మారినదని ప్రకటించే అధికారమును ప్రధాని నొక్రాషీపాషాకు ఇస్తూ, ఈజిప్టు రాజు ఫరూక్ ఈవేళ ఒక ఉత్తరువు చేసినాడు. శత్రుముట్టడిలోనున్నట్లుగా ఒక దేశము పరిగణించబడితే, అక్కడ సైనికపరిపాలన ఏర్పడుతుందన్నమాట. నొక్రాషీపాషా ఈ ప్రకటన చేసినప్పుడు, అతడే ఈజిప్టు మిలటరీ గవర్నరుగా నియమింపబడతాడని తెలుస్తున్నది. అరబ్బులు పాలస్తీనా దండయాత్రకై నిర్ణయించుకున్న మే 15 వ తేదీకి ముందుగా ఫరూక్‌రాజు ఈ ప్రకటన చేయుటవలన, 15 వ తేదీన ఈజిప్టుసైన్యాలు పాలస్తీనాలో ప్రవేశించిన తక్షణమే ప్రధాని శత్రుముట్టడి పరిస్థితులను ప్రకటించగలడని తెలుస్తున్నట్లు, అభిజ్ఞవర్గాలవారు అభిప్రాయపడుచున్నారు. (రాయిటరు)

యూదుల విజయం

బెరూసలెం, మే 12: అరబ్ రేవు పట్టణం జాఫా ఈవేళ యూదులవశమయినది. హగానాదళనాయకులనూ, అరబ్ ప్రముఖులనూ సంప్రతింపులు జరిగినమీదట, నగరాన్ని యూదులవశం చేయడానికి అరబ్‌లు సమ్మతించారు. హగానాదళం దాడిని ప్రారంభించిన తరువాత జాఫా అరబ్‌లలో 100 కి 95 మంది నగరాన్ని వదిలి పారిపోయినారు.

హైఫారేవుకు 8వ మైళ్ళదూరంలో ఉన్న అరబ్‌పట్టణం టైసాన్‌ను కూడా యూదులు ఆక్రమించుకున్నారు. ఇక్కడ కొంతమంది ఇరాక్ ఖైదీలు పట్టుబడినారని యూదులు ప్రకటించారు. బ్రిటిషుసైనికులు జాఫారేవును ఖాళీచేయగానే యూదులు ఆక్రమించుకుంటారు.

శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు పాలస్తీనాపై బ్రిటిష్ ప్రాజాపత్యం పరిసమాప్తమగును. ఉత్తరక్షణంలో స్వతంత్రరాజ్యమును స్థాపించుటకు యూదులు, భారీఎత్తున దండయాత్ర జరిపి, యావత్తు పాలస్తీనాను ఆక్రమించుటకు అరబ్బులు సన్నాహములు చేయుచుండిరి.

జెరూసలేం నగరంలో మూడింట రెండవంతులను యూదులు స్వాధీనం చేసుకున్నారు. బ్రిటిష్ సైనికులు ఉపసంహరించుకుంటున్న వెంటనే యూదులు ఆ ప్రాంతాలను ఆక్రమించుకుంటున్నారు. హైఫా, జాఫాలలో చేసినట్లు యూదులు ఇక్కడకూడా భాడిని ప్రారంభిస్తే, నాయకులులేని అరబ్ ప్రజలు బెథెల్ హంకో, లేక హెబ్రాన్‌కో చారిపోవలసి వుంటుంది. యూదులు త్వరలోనే జనరల్ పోస్టాఫీసును ఆక్రమించబోతున్నారు. యూదు ఏజన్సీ ఆజ్ఞ ననుసరించి యూదు సమాస్తాలు, రేడియో ఆపరేటర్లు, ఇంజనీర్లు మాత్రం అక్కడ పని చేస్తున్నారు.

స్వతంత్ర యూదు ప్రభుత్వం

జెరూసలేంలోని బ్రిటిష్ సైన్యాలు శుక్రవారంనాడు హైఫాకు జారిపోతున్నవని బ్రిటిష్ సైనికకార్యాలయం ప్రకటించినది. శనివారం ఉదయం పాలస్తీనా హైకమిషనర్ కన్నింఘామ్ హైఫానుండి. 'యూరేలస్' అనే క్రూయిజర్‌లో బ్రిటన్ వెడతాడు. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికి, టెల్‌ఏవీవ్‌లో యూదు నాయకులు సమావేశమై, సమితి విభజన పథకం యూదురాజ్యంగా నిర్ణయించిన ప్రాంతంలో స్వతంత్ర యూదు ప్రభుత్వం నెలకొల్పటానికి నిశ్చయించారు. ఈ నాయకులు పదమూడు మంది తాత్కాలిక యూదు ప్రభుత్వంగా ఏర్పడతారని తెలుస్తున్నది. డేవిడ్ బెన్‌గురియన్ ప్రధానీ, యుద్ధమంత్రీ అవుతాడు. ఐక్యరాజ్యసమితిలో యూదు ఏజన్సీ ప్రతినిధి మోషేషెర్టాక్ విదేశాంగ మంత్రిగానూ, ఎలీజర్ కప్లాన్ ఆర్థికమంత్రిగానూ నియమింపబడతారు. యూదు రహస్య సైన్యం హగానా, ఈ నూతనరాజ్యానికి సైన్యంగా ఉంటుంది. రహస్యవాదుల సంస్థ ఇర్గున్ జ్వాయ్ లెయూమీ ఒక రాజకీయ సంస్థగా మారుతుంది.

అరబ్ దాడి

బెథెల్‌హం - హెబ్రాన్ రోడ్డుమీద ఉన్న కఫాల్ ఎజియన్‌లోని యూదు గ్రామాలపై ట్రాన్స్ జోర్డన్ సైన్యం సాయుధ మోటార్లు, బ్రెడ్‌గన్ వాహనాలతో దాడి చేస్తున్నదని యూదులు ప్రకటించారు. పోరాటం భయంకరంగా జరుగుతున్నది. కఫాల్ ఎజియన్ అరబ్బుల వశం కాబోతున్నదని యూదులు కొంచం ముందు ప్రకటించివున్నారు. జెరూసలేం-టెల్ ఎవీవ్ రోడ్డుమీద, జెరూసలేంకు పడమర 14 మైళ్ల దూరంలో వున్న బాబా ఎల్‌వాడ్ గ్రామంవద్దగల జరిగిన పోరాటంలో అరబ్బులు జయించారని, డెమాస్కస్‌లోని అరబ్ కార్యాలయం ప్రకటించినది.

యూదులకు హెచ్చరిక

జెరూసలేం, మే 13: జెరూసలేం-టెల్‌ఏవీవ్ రోడ్డుమీద బాబాఎల్‌వాడ్ వద్దగల జరుగుతున్న పోరాటానికై యూదులు, అరబ్బులు అదనపు బలాలను కూర్చుతున్నారు. అరబ్బులు ఈ రోడ్డు నంతా పూర్తిగా తమ స్వాధీనం చేసు

(2-వ పేజీ చూచుము)

కొరియా ఎన్నికలలో ప్రజాస్వామ్యం గెలుపు

జార్జి మార్షల్ అభినందన

వాషింగ్టన్, మే 12: ఎటులైనాసరే ఎన్నికలను విచ్ఛిన్నం చేయాలనే దుస్సంకల్పంతో, కమ్యూనిస్టు ప్రాబల్యం క్రింద ఉన్న అల్పసంఖ్యాక ముఠా యొకటి చట్టవిరుద్ధ ప్రయత్నములు చేసినప్పటికి, వాటిని జయప్రదముగా నిరోధించి ప్రజాస్వామ్యానికే విజయమును సాధించిపెట్టిన కొరియా ప్రజలను అమెరికా విదేశాంగమంత్రి జార్జి మార్షల్ అభినందించెను.

కడచిన సోమవారంనాటి ఎన్నికలు కొరియా చరిత్రలో ప్రప్రథమంగా ప్రజాస్వామ్య సూత్రబద్ధముగా జరిగిన ఎన్నికలనుచూ మార్షల్ యీ రోజు ప్రత్యేకాపిలేఖరుల సమావేశములో యిట్లు ప్రకటించెను.

కమ్యూనిస్టు ప్రాబల్యము క్రింద నున్న అల్పసంఖ్యాకవర్గము, ఎన్నికలను విచ్ఛిన్నం చేయుటకు చట్టవిరుద్ధముగా విద్రోహ చర్యలు సాగించినప్పటికి, ఓటర్లలో నూటికి 90 మంది ఓటుచేయడము చూడ, కొరియాప్రజలు, ప్రజాస్వామ్యయుతముగా తమ ప్రభుత్వమును తామే నెలకొల్పుకొనుటకు కృతనిశ్చయులై యున్నట్లు స్పష్టముగా తెలియుచున్నది.

కొరియా కమీషన్ సమాలోచన

సియోల్, మే 12: కొరియా ఎన్నికల ఫలితమును నివేదిక రూపమున తయారు చేయుటకు జపాను రాసంకల్పించుకొనిన ఐక్యరాజ్యసమితి కొరియా కమీషనుపై జనరల్ మెకార్థర్ ఆంక్ష విధించుట చాల అమర్యాదకరముగ నున్నదనికి కొందరు అధికారులు అనుచున్నారు. మెకార్థర్ ఆంక్షను గురించి చర్చించుటకుగాను కొరియా కమీషన్ సభ్యులు అత్యవసర సమావేశమును జరుపదలచిరి.

జపానులో తగిన వసతి సౌకర్యములు లేనందువలనే, జపాను రావలదని యీ కమీషనువారికి మెకార్థర్ సలహా యిచ్చినట్లు నమ్మకముగా తెలియుచున్నది. ప్రస్తుత కొరియా కమీషనువారు కొరియాను వదలుటగాని అన్యరాజ్య ప్రతినిధులతో కూడుకొని యిటువంటి కమీషను జపాను వచ్చుటగాని తగదని మెకార్థర్ అనెనట. మెకార్థర్ మాటలకు కమీషను సభ్యులు చాలా కోపంగా ఉన్నారని, తనకులేని అధికారములను కల్పించుకొని యిటువంటి ప్రకటనలు చేయుచున్నాడని కమీషను సభ్యులు భావించుచున్నారని, అభిజ్ఞవర్గములవారు తెలిపిరి.

హైదరాబాద్ కో-ఆపరేటివ్ కమర్షియల్ కార్పొరేషన్, లిమిటెడ్.
హైదరాబాద్, డక్కన్.

హైదరాబాదులో ఆహారధాన్యముల సేకరణ పద్ధతి.

హెచ్, ఇ. హెచ్. నైజాము గవర్నమెంటు వారిచే తయారుచేయబడి హైదరాబాద్ కో-ఆపరేటివ్ సెంట్రల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే నిర్వహింపబడుచున్న ఆహారధాన్యముల సేకరణపు పేర్పాటులో దిగువ విషయములు చేరియున్నవి.
1. రైతులవద్ద అవసరమగు విక్రయములను మిగిలియున్న ధాన్యములో నుండి కొద్ది భాగము ప్రకటితమైన ధరకు. వ్యవసాయదారు నుండి సరాసరి కొనుట.
2. నీలింగు ధరలకు లోబడి. అమలులో నున్న రేట్లకు. బహిరంగముగా హెచ్చు లో కొనుట.
3. నిర్ణీత ధరలకు లోబడి న్యాయసమ్మతమైన రేట్లకు, పెద్ద భూకామందుల వద్ద నుండి, ఆర్థికవసరమగు ఆహారధాన్యములను రీసిరోనుట.
4. హెచ్. ఇ. హెచ్. నైజాము డొమినియనులో చారినంటగా వుండని ఆహారధాన్యములను ఇండియానుండి దిగుమతి చేయుట.

ఈ సేకరణ విధానము గొప్ప ఆహార క్లిష్టతను లొంగించుటకు, సరియైనదిగాను సమ్మతమైనదిగాను నున్నదని
గత అయిదేండ్ల అనుభవము రుజువుపరిచి యున్నది.

కాశ్మీర్ స్వాతంత్ర్యోత్సవాలు

భద్రతామండలిలో భారత ప్రతినిధివర్గ నాయకుడుగా పనిచేసిన శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్, అధినివేశ మంత్రి కిద్వాయ్, కాశ్మీరు ప్రధాని షేక్ అబ్దుల్లా గార్లను శ్రీనగరు వీధులలో ఊరేగింపు చేస్తున్న దృశ్యం.

కాశ్మీరు యుద్ధంలో భారతసేనలఅఖండవిజయం

రెండురోజుల్లో వెయ్యిమంది శత్రువులుహతం

జమ్మూ, మే 12: ఝూంగర్ రంగములో సోమవారమునాడు ఓడిపోయి దూరపు కొండలలో తలదాచుకొన్న శత్రువులు మంగళవారము మీర్పూర్‌నుండి మరొక 800 మంది దుండగీండ్రను చేర్చుకొని ఝూంగర్‌కు ఉత్తరంగా నున్న మన స్థావరములను ముట్టడించిరి. కాని ముట్టడి విఫలమై 200 శత్రువులు మరణించిరి. ఇంకా ఎక్కువగా గాయపడిరి. సోము, మంగళవారముల పోరాటములలో దనూరమి 1000 మంది శత్రువులైనా మరణించిరనీ, 1600 మంది పైగా గాయపడిరనీ తాజా అంచనా వేయబడినది. ఇక మన సైనికులకు కొరకిన మందుసుండు సామగ్రికి, రకరకముల నవీన నాయుధములకు అంతేలేదు.

ఈ రెండు రోజుల పరాజయముతో శత్రుసంఖ్య పాపము చాల తగ్గిపోయినది. వారి ఉత్సాహముకూడ నశించినట్లు తోచుచున్నది.

భారతసేనలకు షేక్ అబ్దుల్లా జోహార్లు

శ్రీనగర్, మే 11: కాశ్మీర్ దుండగీండ్రి దురంతములను, వానిని కాశ్మీర్ ప్రజ లెదుర్కొన్న విధమునూ చిత్రించుచు గతరాత్రి ప్రదర్శింపబడిన ఒక నాటకమును పండిట్ నెహ్రూ దర్శించెను. నాటకమైన తర్వాత కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఉపన్యసించుచు, కాశ్మీర్ ప్రజలు పండిట్ నెహ్రూకు ఎల్లప్పుడూ కృతజ్ఞులనీ, శత్రువులబారినుండి తమ్ము రక్షించిన భారతసేనల ఔదార్యమును వాభప్పటికీ మరిచిపోలేరనీ అన్నాడు.

మౌలానా ఆజాద్ ఉద్బోధన

శ్రీనగర్, మే 11: "నేను కాశ్మీరీ ప్రజలకు ఏదో సందేశ మిచ్చుటకు రాలేదు. వారు 3 గొప్ప ఆదర్శములను సాధించినందుకు అభినందించుటకు వచ్చితిని." అని విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఒక బహిరంగసభలో సేటి సాయంత్రం ఉపన్యసించెను.

(1) ఒకే నాయకుని నాయకత్వమునను సరించుట (2) భారత ముస్లిమ్‌లకు తెగాక ఏ మతవర్గమునకు చెందని ఒక పార్టీనే నమ్ముకొనియుండుట (3) అధిక సంఖ్యాకులైన ముస్లిమ్‌లు తమ అల్పసంఖ్యాకవర్గముల విశ్వాసమును చూరగొనుట. ఈమూడు గొప్ప ఆదర్శములలోనూ కాశ్మీరీలు విజయము సాధించిరని మౌలానా ఆజాద్ వారి నభినందించెను. ఆఖరి శత్రువుకూడ నశించువరకూ కాశ్మీరీలు యుద్ధమునకు పరిణామునకు పనుపరాదని ఆయన వారి నుద్బోధించెను.

హైదరాబాద్‌కు జమైత్ సహృద్భావ రాయబారము

బేరూత్, మే 12: పాకిస్థాను ప్రజలు హైదరాబాదీయులపట్ల తమ సహృదయమును చూపుకొనవలెనని, హైదరాబాదు ప్రజలు భారత అధినివేశమువల్ల తమ వైభవిని చూపుకొనవలెనని అప్పటి ప్రజలపట మనస్సున కెక్కునట్లు చెప్పుటకుగాను, జమైతుల్ ఉల్మా హింద్ జమ్యూద్వాపరాయదారు మౌలానా లద్వికలో పాకిస్థాను, హైదరాబాదులకు చెప్పును. (అ. ప్రె.)

సమీప ప్రాచ్యదేశాలపై సోవియట్ దండయాత్ర ప్రమాదం

అదనుకొరకే రష్యా నిరీక్షిస్తున్నదని అమెరికన్ కాంగ్రెస్ హెచ్చరిక

వాషింగ్టన్, మే 12: సమీపప్రాచ్యంలోని టర్కీ, ఇరాన్ మొదలగు దేశములోనికి తన సైన్యములను యేవిధముగనైనా సంపుటకు సోవియట్ ప్రభుత్వం తన రాజదీపత్రతన సంధానూ ప్రయోగించి శాయశక్తులా పనిచేయుచున్నదని, యిట్లు సైన్యములు పంపుటకు తగిన అవకాశములు, అవసర పరిస్థితులు దాపురించు లవి యేర్పడకపోయిన పక్షములో, వాటిని సోవియటు ప్రభుత్వమే సృష్టించుచున్నదని, విదేశాంగ వ్యవహారముల పరిశీలనకై అమెరికన్ కాంగ్రెసుచే నియోగింపబడిన ఉపసంఘం తన నివేదికలో తెలియజేసెను.

ఇట్లు పంపుటకు సైన్యమే అనుకొన్న వ్యవధిలో ఆశించిన ఫలితముల సాధించగలదు. అసలు దండయాత్ర ప్రమాదమునకు కారణం నైసర్గికముగా సమీప ప్రాచ్యము రష్యా కుచాల చేరువగనుండుటే. ముఖ్యంగా సోవియట్ సరిహద్దుల నానుకొనిఉన్న, టర్కీ, ఇరాన్ మొదలగు దేశములపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపవలెను. స్థానికంగా యీ దేశములలో కమ్యూనిస్టు అలజడి చెప్పుకోదగినంత లేనప్పటికి రష్యా సరిహద్దుల నానుకొని ఉండుటవల్ల నేనీటిని సరించి ప్రత్యేకంగా ఆందోళన పడవలసి ఉన్నది.

ఇతరులు యే అవకాశమును కల్పించినా దానిని స్వప్రయోజనార్థం వినియోగించుకొంటూ, వెల్లువెల్లగా సైన్యములను ఈ దేశములలోకి చొప్పించవలెనని ప్రస్తుతం రష్యన్ రాజ్యాంగతంత్రం పనిచేయుచున్నది. ఏదైనా సాకుదొరికినా, దొరుకకపోయినా, అనుకూలమైన తరుణము వచ్చినట్లు సోవియట్ ప్రభుత్వం తలచినట్లయిన, సమీప ప్రాచ్యదేశములపై సోవియట్ దండయాత్ర సంగ్రామము గాకపోదు. సమీప ప్రాచ్యమందలి విచిత్ర సాధనసంపత్తి, దాని విచిత్ర సమస్యలు, అటు కమ్యూనిస్టులు యిటు దేశరక్షకులు, నిర్మాణాత్మకమైన పరిశ్చర్యల మేధాసంపనకు, ఒక సవాలుగాఉన్నవి.

న్యూఢిల్లీ, మే 12: అపహృత స్త్రీలను బలవంతమే విడిపించుకొనుటలో తాను నిరాసక్తుడనని, స్వయంగా సహాయపడుచేయనని భారతప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ నిన్న నిర్మొహమాటముగా విరమించెను.

రష్యా ప్రతిపాదనకు అమెరికాతిరస్కృతి

విఫలంకాగలచర్చలవల్లహాని ఎక్కువనిమార్షల్ ప్రకటన

వాషింగ్టన్, మే 12: అమెరికా, రష్యాలు తమవిభేదాలను పరిష్కరించుకొనుటకై, ప్రత్యేకంగా సంప్రదింపులు జరపటం అవసరమని, (అమెరికా రాయబారి ప్రస్తావన చేసినమీదట) రష్యా విదేశాంగమంత్రి మాలటావ్ ఆదివారంనాడు చేసిన ప్రతిపాదనను అమెరికా విదేశాంగమంత్రి మార్షల్ ఈవేళ నిరాకరించాడు. ఈ విభేదాలు అనేక దేశాలకు సంబంధించిన అంశాలనీ, అందువలన ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి, బెర్లిన్ పాలన సంఘం మొదలయిన సంయుక్త సంస్థలతోనే ఆ విభేదాలను పరిష్కరించుకోవాలి కాని, తమకుతామే కూర్చుని సంప్రదింపులు జరపటానికి వీలులేదనీ, మార్షల్ స్పష్టపరిచాడు.

బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ ఈవేళ కామన్సుసభలో ఈ విషయములు ప్రస్తావిస్తూ, ఇటుపక్కల ముఖ్యమైన సంధి హాలు, అనుమానాలు, మొదలయినవి పోతేనే తప్ప, సమావేశాలు జరిపి ప్రయోజనం లేదని అన్నాడు. భద్రతామండలి, బెర్లిన్ పాలన సంఘం మొదలయినవాటి ద్వారా ఈ విభేదాలు పరిష్కారం కావటం సాధ్యపడుతుందని అందరిలో ఎవ్వరూ ఆశపెట్టుకొనడం లేదు.

మార్షల్ జవాబు

మాలటోవ్ చేసిన ప్రతిపాదనను నిరాకరిస్తూ మార్షల్ ఈ క్రింది జవాబు నిచ్చాడు:

"రష్యా అమెరికాలు, తమ విభేదాలను పరిష్కరించుకొనుటకై, ఉభయులూ విడిగా సమావేశం కావాలని రష్యా విదేశాంగమంత్రి చేసిన ప్రతిపాదనను నేను నిరాకరిస్తున్నాను. ఇతరదేశాలకు సంబంధించిన విషయాలపై, ఆ దేశాలతో సమిత్తింలేకుండా, రష్యాతో సరాసరి ఒప్పందములు చేసుకొనటానికి అమెరికా అంగీకరించదు. ఇటువంటి అంశాలన్నిటిని సంయుక్త సంస్థలద్వారానే పరిష్కరించాలని అమెరికా అభిప్రాయపడుతున్నది. కొరియా ఫలితము, బెర్లిన్ పాలనసంఘపు సమస్యలు, ఆస్ట్రియాసంధి ఒప్పందము, మొదలైనసమస్యలను భద్రతామండలివంటి ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలద్వారానూ, బెర్లిన్ పాలకసంఘం మొదలైన సంస్థలద్వారానూ పరిష్కరించుకో వలెను.

అంతేకాని ఊరకనే చర్చలు జరిపి ప్రయోజనంలేదు. ఆ చర్చలు తప్పనిసరిగా విఫలంకాగలవు. ఈ విధముగా చర్చలు (పరిష్కార ప్రయత్నాలు) భగ్నంకావటం వలన ప్రపంచంలో విపరీతఫలితాలు ఏర్పడగలవు.

అమెరికా ఉద్దేశ్యం

అమెరికా రాయబారి స్మిత్, మాలటోవ్‌ను కలుసుకొనటానికి వేరే కారణం ఉన్నది. అమెరికాలో ఎన్నికలు వస్తున్నందువల్ల, సోవియట్-అమెరికన్ సంబంధాలనుగురించి అనధికార ప్రసంగాలు (ఎన్నికల ప్రచారం) అనేకం జరుగవచ్చును. ఈ అనధికార ప్రసంగాలవలన రష్యా మోసపోకుండా, అమెరికా విదేశాంగ విధానం, ఎన్నికలు సమీపిస్తున్నందువలన, ఏమీ మారబోదని మాలటోవ్‌కు తెలియజేయటానికే స్మిత్ అలిఖిత కలుసుకున్నాడు. అంతేకాని సాధారణ చర్చను (అన్ని అంశాలమీదా) జరుపుతానని స్మిత్ ప్రతిపాదించలేదు.

మాలటోవ్‌పై విమర్శ

స్మిత్ ప్రతిపాదనకు మాలటోవ్ ఇచ్చిన జవాబులో, రష్యా వైఖరిలో మార్పు వచ్చినదని సూచించే అంశం ఒక్కటికూడా నాకు కనిపించలేదు. అంతేకాదు. ఉత్తర ప్రత్యుత్తరాలను బహిరంగం ఉంచుమని మేము కోరినప్పటికీ, వాటిని ప్రకటించి రష్యా విశ్వాసాన్ని భంగపరచినది. ప్రజల వైఖరి ఎలాగా వక్రతలో ఉంటుందని భయపడి, సంప్రదింపులను ఆపకుండా వుండాలంటే, రహస్యంగా సంప్రదింపులు జరుపవలసివుంటుంది. కాని రష్యా ఆ అవకాశం లేకుండా చేసింది.

మాలటోవ్ తన ప్రసంగంలో చెప్పిన ఈ వాక్యాలను గమనించవలసి వున్నది. "సోవియట్ ప్రభుత్వం అమెరికా ప్రతిపాదనలు యంతో సంతోషిస్తున్నది. అమెరికాతో సహకరించాలనే రష్యా మొదటినుంచీ ప్రయత్నిస్తున్నది. రష్యా ప్రజలు దానికి సుముఖులుగానే వున్నారు.

(2-వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

సర్వధారి సం॥ వైశాఖ శు॥ షష్ఠి
1948 సం॥ మే 14 శుక్రవారం
శు॥ షష్ఠి రా 9-50 పున ఉ 6-6 పుష్య తె 4-35 వర్జ్యం ప 1-36 ల 3-6 కు.
శు॥ సప్తమి మే 15 శనివారం
శ॥ సప్తమి సా 7-29 ఆర్రో రా 3-4 వర్జ్యం ప 4-34 ల 6-4 కు.

ఆంధ్ర పత్రిక
సర్వధారి సం॥ వైశాఖ శు॥ షష్ఠి
శుక్రవారం

అమెరికా తిరస్కృతి

అమెరికా - సోవియెట్ రష్యా ప్రభుత్వముల కేర్పడిన దురభిప్రాయములను తొలగించుకొను నిమిత్తము ఉభయ దేశ ప్రతినిధులు సంప్రతింపులు ప్రారంభించుటకు తమ కెట్టి అభ్యంతరము లేదని సోవియట్ విదేశాంగ మంత్రి మాలటాఫ్ ప్రకటనకు అమెరికా ప్రభుత్వ కార్యదర్శి జార్జి మార్షల్ "సమాధానము కొరకు సంప్రతింపులు జరిపి విఫలమగుటవలన ప్రపంచమునకు తీరనిహాని కలుగగలదు. విఫల ప్రయత్నములు చేయుటకంటె అట్టిప్రయత్నములు చేయకుండుటే వివేకవంతము, వాంఛనీయము"అని ఇచ్చిన సమాధానము వింతగగాని, విపరీతముగ గాని లేదు. సోవియట్ రష్యాను తాము సమాలోచనల కాహ్వానింపలేదనియు, ఇటీవల రష్యా గురించి అమెరికాదేశమున ప్రచారమైన అనేక ప్రకటనలవలన సోవియట్ ప్రభుత్వము, అమెరికా ప్రభుత్వ వైఖరిని అపార్థము చేసుకొనుటకు అవకాశ మేర్పడియుండవచ్చునని అట్టిఅపోహలకు ఆస్కారము లేకుండచేయుటకే మాస్కోలోని తమ రాయబారి అమెరికా ప్రభుత్వ వైఖరిని స్పష్టము చేసినని జార్జి మార్షల్ చేసిన విశదీకరణవలన ఎవరికిని ఎట్టి ప్రయోజనము ఉండదు. అమెరికా ప్రభుత్వ వైఖరిని మరల ఒక ప్రకటనముద్వారా విశదీకరింపవలసిన అవసరమేమియు లేదు.

"కార్యాచరణ అవసరము, సాధ్యము అయిన రంగములందు తక్షణము పనులు జరుగుటే ప్రస్తుతావసరము" అని జార్జి మార్షల్ హెచ్చరించెను. సమావేశములు, సంప్రతింపులు గాక, కార్యాచరణమే ప్రధానమని, అపోహలు అట్టి కార్యకలాపములవలననే తొలగిపోగలవని విశ్వసించిన అమెరికా ప్రభుత్వ కార్యదర్శి తన కార్యాచరణపథకములే అమెరికా-రష్యాల కేర్పడిన విభేదములకు కారణమని గ్రహించినట్లు లేదు. అమెరికన్ రాయబారి బెడెల్ స్మిత్‌కు సోవియట్ విదేశాంగ మంత్రి మాలటాఫ్ వ్రాసిన సమాధానమునందు ఈ విషయమునే స్పష్టము చేసియుండెను. "దేశముల స్వాతంత్ర్యము, సార్వాధికారములను గుర్తించి ఐక్యరాజ్య సమితి నిబంధనలకు బద్ధమై అమెరికా చిరూరపు పునరుద్ధరణకు అర్థిక, సహకార విధానమును అమలు చేసియుండిన పక్షమున రష్యా ప్రతికూల వైఖరిని అవలంబించవలసిన అవసరమేమియుండదు" అని మాలటాఫ్ ప్రకటించియుండెను. ఇందుకు మార్షల్ సూటిగ సమాధాన మివ్వలేదు. పారిస్‌లో గత సంవత్సరము జరిగిన మార్షల్ పథక సమావేశమునాడే ఈ విభేదములు స్పష్టముగ వెల్లడియైనవి. యూరపు, అఖిల ప్రపంచము రెండుగ విభాగమైనట్లు అన్ని దేశముల రాజ్యాంగవేత్తలు అభిప్రాయపడిరి. అప్పటినుండి రష్యా, అమెరికా ప్రభుత్వములు విభిన్న విరుద్ధ విధానముల ననుసరించుచుండెను. ఉభయులు ప్రస్తుత విధానములను, కార్యక్రమములను విరమింపక రాజీకొరకు ఎన్నిప్రయత్నములు చేసినను ప్రయోజనము ఉండదు. మాలటాఫ్, మార్షల్ ప్రకటనలవలన వారి ప్రభుత్వములు సరిక్రొత్త విధానములను, కార్యక్రమములను అనుసరింపదలచలేదని స్పష్టమగుచున్నది. ఇట్టి పరిస్థితులలో బెడెల్ స్మిత్-మాలటాఫ్ ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకొనుటలో ఇరుపక్షముల ఉద్దేశ్యమేమో స్పష్టమగుట లేదు. నేటి విషమ పరిస్థితులకు రష్యా విధానమే కారణమని అమెరికా, అమెరికా విధానమే కారణమని రష్యావాదించుటవలన ఏపక్షమునకు ప్రయోజనము లేదు. ఈ పరస్పర నేరారోపణ గత మూడు సంవత్సరములనుండియు జరుగుచునే యున్నది. పారిస్ విదేశాంగ మంత్రుల సమావేశ వైఫల్యానంతరము ఇదేవిధముగ మాలటాఫ్, బెవిన్‌లు ఒకరినొకరు నిందించుకొనిరి. బ్రిటన్, అమెరికాలు ఒక కూటముగ ఏర్పడి సోవియట్ రష్యాపై కుట్ర సన్నుచున్నట్లు మాలటాఫ్ ఆరోపించియుండెను.

అప్పటినుండి ఈ అగ్రరాజ్య ప్రతిష్టంభనా పరిష్కారమునకు అగ్రనాయకత్రయ సమావేశ మొకటి జరుగుటవసరమని వివిధ వర్గములకు చెందిన రాజ్యాంగ తంత్రజ్ఞులు సూచించిరి. స్టాలిన్ వాషింగుటన్ వచ్చిన కలుసుకొనుటకు తమ కెట్టి యభ్యంతరము లేదని ట్రూమన్ ప్రకటించెను. అగ్రనాయకత్రయ సమావేశము ప్రస్తుతము అనవసరమే గాక, అందువలన ఎట్టి ప్రయోజనము లేదని బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటించియుండెను. మొన్నటి దినము కామన్సుసభలో బ్రిటిష్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటన ఇందుల కనుగుణముగనే యున్నది. ఇరుపక్షముల హృదయములందు పరివర్తనము వచ్చినగాని, ఉభయులు నిష్కపటముగ ప్రవర్తించినగాని ఈ సమస్యలు పరిష్కారము కాజాలవు. ఈలోపున వివిధ దేశములు శాంతిని గురించి ప్రసంగములు చేయుచు, యుద్ధమునకు తయారగుటతప్పదు. యుద్ధ సన్నాహములు యుద్ధమునకే దారితీయునుగాని, అది కేవలము ఆత్మరక్షణకే యని, ఆత్మవంచనము చేసుకొనినను శాంతికి దూరి తీయవు.

డచ్చిరాణి విల్‌హెల్మినా రాజ్యపరిత్యాగం

హేగ్, మే 12: ఈ సంవత్సరం సెప్టెంబర్ మాసారంభమునందే, సింహాసనమును యువరాణి జూలియానాకు అప్పగించి, రాజ్యపరిపాలన బాధ్యతలనుండి తాను విరమించుకొనుచున్నట్లు, డచ్చిరాణి విల్‌హెల్మినా నేటిరాత్రి రేడియో ద్వారా ప్రకటించినది. ఇంకా కొంతకాలంపాటు సింహాసన మధిష్ఠించవలసినది గా యువరాణి జూలియానా అర్థించుటచే, ఆగస్టు 31 వ తేదీవరకు రాణిగా ఉండుటకు తాను అంగీకరించితినని, సెప్టెంబరు 1 నుండీ యువరాణి రాజు కావలదని విల్‌హెల్మినా పల్లవించెను.

బాధ్యతను దాపరించి, శక్తివంతుడు కావలసియున్నపుడు లుదుటుగల్లనే తాను సింహాసన పరిత్యాగము చేయుచుంటినని విల్‌హెల్మినా ప్రకటించెను.

యువరాణి జూలియానా 39 సంవత్సరములు. యుద్ధము దీర్చగా కీర్తి అను జర్మన్ రాజును వివాహమాడెను.

'సంస్థానపరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నవి'

శ్రీ కాశీనాథరావు వైద్యప్రకటన

('ఆంధ్ర పత్రిక' విలేఖరి)

హైదరాబాదు, మే 12: "హైదరాబాదు సంస్థానకాంగ్రెసు కోరిన కోరికలకు అంగీకరింపకుండనే నైజాము నన్ను విడుదల చేసినందుకు సంతోషము బదులు విచారము కలుగుచున్నది." అని ప్రముఖ కాంగ్రెసు నాయకుడు కాశీనాథరావు వైద్య 3½ నెలల నిర్బంధానంతరము సెంట్రల్ జైలునుండి విడుదలచేయబడిన సందర్భములో ఒక ప్రకటన చేసినాడు.

"సంస్థాన కాంగ్రెసుతో రాజీకి వచ్చి రాజకీయ ఖైదీలను, డిటెన్యూలను అందరినీ విడిచిపెట్టినందే తప్ప నాయీ విడుదలకు అర్థములేదు. సంస్థాన పరిస్థితులు పూర్వముకంటె మరింత అధ్వాన్నముగా నున్నవి. హత్యలు, లూటీలు సామాన్యమైపోయినవి. ప్రభుత్వము ప్రజల విశ్వాసమునుగాని సహకారమునుగాని చూరగొనుటలేదు. రజాకార్ల దుండగములు సంస్థానమును నాశనము చేయుచున్నవి. సంస్థాన కాంగ్రెసునాయకులను నిర్బంధించుటచే వారి శక్తి, ధైర్యము తగ్గిపోయినదని ప్రభుత్వము తలచుచుండినచో అది కేవలము పిచ్చిభ్రమ. ఇది ప్రజాస్వామికయుగము. ప్రజల నెంత అణచిపెట్టిన వారి శక్తి అంత విజృంభించును. కనుక ప్రజలకు బాధ్యతాయుత పరిపాలన మిచ్చి, హైదరాబాదు రాజ్యాంగ నిర్మాణముకై కృషి చేయవలసిందిగా నన్ను ఒక రాజ్యాంగ పరిషత్తును ఏర్పరచి, జనవాక్య నిర్ధారణద్వారా హైదరాబాదు ఇండియాలో చేరునా లేదా యను విషయమును తేల్చుకొనుట రెండుకటియే నిజమైన మార్గము. ఇది ఎంత త్వరగా జరిగిన నైజాంనవాబుకు అంత శ్రేయస్కరము."

వైద్యాప్రభృతుల విడుదల

హైదరాబాద్, మే 12: సంస్థాన కాంగ్రెస్ ప్రముఖులు కాశీనాథరావు వైద్య, కె. తాతాచారిగార్లు నిన్న మధ్యాహ్నం హైదరాబాద్ సెంట్రల్ జైలునుండి విడుదల చేయబడిరి. వైద్యగారు జనవరి 26 న అరెస్టు చేయబడిరి. తాతాచారిగారు మార్చి 30 న అరెస్టు చేయబడిరి.

విడుదల అనంతరం తాతాచారిగారు నాతో యిట్లు నుడివిరి: మానిశుదల మాపకాణ ఆశ్చర్యము కలిగించినది. జైలు అధికారులు నిన్న రిగం ప్రాంతమున మాసామానులు స్వీకరింపలసినదని చెప్పిరి. మరొక జైలుకు పంపెదరు కాబోలు ననుకొంటిమి కాని కొద్దినేపటిలోనే విడుదల విషయము తెలిసినది.

కాశీనాథరావు వైద్య గారికి తోటి డిటెన్యూలు పిక్నిక్ లిచ్చిరట. ఆ సందర్భమున ఆయన, తమక్షేమకోలదికోలపు శాంతికి అయినను అవకాశము కలిగించినందుకు నిజాము ప్రభుత్వమునకు ధన్యవాదములర్పించి, జైలులో యుండుట తమకు నిజముగ చాల హాయిగనుండెనని అనెనట.

వైద్యగారు కొంచెం చిక్కినా ఉల్లాసముగను ఆరోగ్యముగనే యుండిరి. హైదరాబాదు సెంట్రల్ జైలులో ప్రస్తుతము 200 పైచిలుకుమంది రాజకీయ ఖైదీలున్నట్లు తెలిసినది. వీరిలో కొందరు బి క్లాసు వారు. ఏ క్లాసు వారెవ్వరునులేరు. ఎం. ఆర్. పాట్నీ, మాధవరావ్ అన్వాలీ మొదలైనవారి కందరికిని బి క్లాసు మాత్రమే యిచ్చిరి. ఇచ్చట వారందరి ఆరోగ్యమును బాగుగానే యున్నదని, మిగతా కొన్ని జైళ్ళలోవలె యిచ్చట సంఘటన లేమీ జరుగలేదని తెలిసినది.

బాంబు ప్రేలుళ్లు

హైదరాబాదు, మే 12: హైదరాబాదు నందలి పాలెస్ టాకీసు, సెంట్రల్ టాకీసు హాలులలో నేటి సాయంత్రం రెండు బాంబు ప్రేలుడులు సంభవించినవి. సినిమా జరుగుచుండగా పాలెస్ టాకీస్‌లో సరిగా 7-35 కు రిజర్వు సీట్ల మధ్యన ఒక బాంబు ప్రేలెను. ఎవరికిని హాని జరుగలేదు కాని కుర్చీలు కొద్దిగా పాడైనవి. అదే సమయములో అఫ్జల్‌గంజి సమీపమున్న సెంట్రల్ టాకీస్‌లో గూడ ఒక బాంబు ప్రేలెను గాని ఎవరూ గాయపడలేదు.

ఇట్టి సంఘటనలు బాబాపు రోజూ జరుగుచున్నను పోలీసు లెవరినీ పట్టుకొనుటలేదు. ప్రజలు తమకు సహకరించుటలేదనుచు పోలీసులను నిర్ణయించుట కష్టముగా నున్నదని వారు నాతో చెప్పిరి.

(స్వ. వి.)

సర్గ్రామ్ పోలీసు స్టేషన్‌పై దాడి

నిజాం ప్రభుత్వాలోచన

హైదరాబాద్, మే 11: "ఈ సాయంకాలం ఖిల్లాలోని సర్గ్రాము పోలీసు స్టేషన్ను, మే 5 వ తేదీన 3 బాంబులినిగా జనం వచ్చి దాడిచేశారు. వారి లో చూసినవన్నీ పైపికులు, పోలీసులు, ఉన్నారు. దాడిచేసిన సంఘద్వర మరణపాలకులుకూడా ఉన్నవి. ఈ దాడిలో ముగ్గురు నిజాంపోలీసులు గాయపడ్డారు. మే 8 వ తేదీన 60 మంది మరణించారు, వైజ్ఞప్లతో పర్భాని జిల్లాలోని బచ్చి పోలీసుస్టేషన్‌పై దాడి చేసి ధ్వంసం చేశారు. ఇదు ఒక పోలీసుఇన్స్పెక్టర్ ఇంటిమీదపడి స్త్రీల నగ్నులు ఒలుచుకున్నారు. చుచాకీ కాల్పులు: ఒక ఘటన, ఒక పిల్ల, గాయపడ్డారు. దాడి చేసినవారు యూనియన్‌కు చెందిన బల్దానా జిల్లావారు అని తెలిసినది." అని నిజాం ప్రభుత్వం ఒక ప్రకటన చేసినది.

(యు. పి. ఐ.)

నిజాం రాజ్యాంగ ప్రతిష్టంభన

పరిష్కారయత్నాలకు సంస్థాన కాంగ్రెస్ సహకారం

హైదరాబాదు, మే 12: "మరికొన్ని రాజ్యాంగ సంస్కరణలను పొందుపరుస్తూ ఇటీవల నిజాంనవాబుగారు జారీచేసినఫర్మానాను కేరళం అక్షరాలాగాక, సుహృద్భావముతో అమలుజరిపి ప్రస్తుత రాజ్యాంగ ప్రతిష్టంభనమును పరిష్కరించుటకు నిజాంప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకొనగలదని నేనాశిస్తున్నాను" అని సంస్థాన కాంగ్రెస్ ప్రముఖుడొకడు యునైటెడ్ ప్రెస్ విలేఖరితో అన్నాడు. ఈ సందర్భములో ప్రభుత్వముచేయు ఏ ప్రతిపాదనముపైన విచారించుటకు సంస్థాన కాంగ్రెస్ సిద్ధముగ నున్నదనికూడ వీరు తెలియజేసిరి.

'దౌర్జన్యవాదం పనికిరాదు'

హరిశ్చంద్ర హెడా ప్రకటన

'గాంధిజీ హత్య అనంతరము కూడ రాజకీయపక్షములు దౌర్జన్యవాదమును పాతము ధైర్యకుండుట విచారకరము. వాస్తవమైన ప్రజాస్వామికము ప్రజల స్వేచ్ఛాభిమతములపై స్థిరమైన పునాదులపైనే ఏర్పడును' అని సంస్థాన కాంగ్రెసు ప్రముఖుడు హరిశ్చంద్ర హెడా గారు సంస్థాన ఆంధ్ర సోషలిస్టు నాయకుడు ఎన్. బి. గిరిగారి ప్రకటనకు ప్రత్యుత్తరముగ ఒక ప్రకటన చేసిరి.

నిజాము ప్రజలు సోషలిస్టుపార్టీ విధానమయిన దౌర్జన్యవాదమును ననుసరించి, ప్రభుత్వమునకు ప్రతిఘాత కలిగించవలసినదని గిరిగారు తమ ప్రకటనలో హెచ్చరించిరి.

హెడాగారు ఆ హెచ్చరికను ఖండించుచు, నిజాము ప్రజాస్వామ్య ప్రతికూలమే కాక నిరంకుశమత తత్త్వపూరితమైనదై అంతులేని దౌర్జన్యము నుపయోగించినను, కాంగ్రెసువారు అణుమాత్రము భీతిచెందనక్కరలేదని వక్కాణించిరి. అనతికాలములోనే సంస్థాన కాంగ్రెసు భారతజాతీయ కాంగ్రెసుశాఖ కాగలదని, అప్పుడు అహింసా గాంధితత్వములలో నమ్మకములేని నాగేష్వరికిని అందు స్థానముండదనికి. స్పష్టమైన ఆశయములు లేనివారు కాంగ్రెస్‌లోనుండి తొలగవలెనని కార్యక్రమమును సరిగా అవగాహన చేసికొనుట, ఆచరణయందుంచుట లేక యిప్పటికి హైదరాబాద్ రాజకీయములు చాల యిబుకవ పడినవని, యిది జరిగిన గాని హింసా హింసలలో ఏదియు జయింపజాలదనికి.

కమ్యూనిస్టులకు సంస్థాన ప్రధాని మద్దతు

విజయవాడ, మే 12: హైదరాబాదులో పరిస్థితులను గురించి ఇటీవల భారత ప్రభుత్వం చేసిన ప్రకటనకు సమాధానంగా నైజాం ప్రభుత్వం కమ్యూనిస్టులకు మద్దతు నిచ్చి మామూలు సర్కారు జిల్లాలపై దృష్టి తీయడానికి యత్నిస్తున్నట్లు తెలియుచున్నది. మునగాలలో మే 15 వ తేదీని రిపబ్లిక్ స్థాపన ప్రకటించ నిశ్చయించిన కమ్యూనిస్టులకు పూర్తి సహాయమిచ్చి, వారిపై భారత యూనియన్ సైన్యాలు దండెత్తి రాకుండా నిరోధించుటకు కోదాడలో నిజాం సిపాయిలు వచ్చి నిలుపరించబడినవి. ఇప్పుడు నల్లభాపురం అడవులలో కమ్యూనిస్టులకు సురక్షితమైన క్షేమమైన ఆశ్రయమును స్థాపించుకొనునిచ్చి, అక్కడనుంచి యూనియన్ ప్రాంతాలపై వారు దాడిచేయుటకు అవకాశములిచ్చుచూ, యూనియన్ సైన్యాలు ప్రతీకారం చేయుటకు వీలు లేకుండా చేయవలెనని కూడా నైజాం ప్రధాని నిశ్చయించిరి. మునగాల లింగగిరి పరగణాలలో కమ్యూనిస్టులు రిపబ్లిక్ స్థాపించుకొని స్థిరమవగానే, వారికి ఆయుధాలిచ్చి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలపై దాడిచేయు ప్రోత్సహించుటకు కూడా నిజాం ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియుచున్నది. అట్లు కమ్యూనిస్టులద్వారా పై మూడు సర్కారు జిల్లాలను తెలంగాణాలో కలుపుకొని, భారతప్రధాని సవాలుకు నైజాం ప్రధాని లాయక్ అలీ సమాధానమివ్వ నిశ్చయించినట్లు, ఈ చర్యలకు సిద్ధపడుతున్నట్లు తెలియుచున్నది.

(యు. పి. ఐ.)

బ్రిటన్‌లో ఆధునిక మారణాస్త్రాల నిర్మాణం

సంతృప్తికరంగా సాగుతున్నదని రక్షణమంత్రి ప్రకటన

లండన్, మే 12: బ్రిటన్‌లో అతినవీనమైన అన్నిరకముల ఆటమిక్ ఆయుధముల నిర్మాణం చాల సంతృప్తికరముగా సాగుచున్నదని బ్రిటిష్‌ప్రభుత్వ రక్షణశాఖామాత్యుడు ఎ. వి. అలెగ్జాండర్ యీరోజు రాత్రి కామన్సుసభలో వెల్లడించెను. ఆటమిక్ ఆయుధము పరిశోధనకు వాటి నిర్మాణములో అభివృద్ధికి యెక్కువ ప్రాధాన్యత ఒసంగబడుచున్నదని, అన్నిరకముల ఆయుధముల నిర్మాణము ఆలోచనలో నున్నదని, అలెగ్జాండర్ వల్లడించెను. ఇంతకు మించి ఆటమిక్ ఆయుధముల గురించిన సమాచారము తెలుపుట క్షేమప్రదము గాదని అలెగ్జాండర్ అనెను.

చంద్రనగర్ మునిసిపల్ ఎన్నికల వాయిదా

యూనియను-ఫ్రెంచిప్రభుత్వ ఒడంబడిక పర్యవసానము

చంద్రనగరము, మే 12: "భారత యూనియను ఫ్రాన్సుప్రభుత్వము గానించుకొన్న ఒడంబడిక ఫలితముగా మే 16 తేదీన జరుగవలసి యుండిన చంద్రనగర్ మునిసిపల్ ఎన్నికలు వాయిదాపడినవి" అని చంద్రనగర్ నూతన ఎసెంబ్లీభవనము నుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది.

నియోజిత సభ్యులతో కూడుకొన్న కార్యనిర్వాహకవర్గ ఇంకా ఆరు నెలలవరకు చంద్రనగర పరిపాలనమును నిర్వర్తించునని తెలియుచున్నది. (ఆ. ప్రె.)

జునాగఢ్ సౌరాష్ట్రలో చేరుట

రాజకోట, మే 12: సంస్థానశాఖవారు జునాగఢ్ భవిష్యత్తు విషయమై సౌరాష్ట్ర రాజప్రముఖునితోనూ, ప్రధానామాత్యునితోనూ తదితరులతోనూ ఇటీవల జరిపిన చర్చల పర్యవసానముగా, ప్రస్తుత పరిపాలనా వ్యవస్థతో జునాగఢ్ ప్రజలకుకూడా అనుబంధము కల్పించవలసిన నిర్ణయించినట్లుగా తెలియచ్చినది. అయితే ఈ అనుబంధము ఏ తీరిగా ఉండవలెను అన్న విషయము ఇంకను పరిపక్వముగా నిర్ధారింపబడలేదు.

జునాగఢ్ భవిష్యత్తు ప్రజాభిప్రాయము మీదనే ఆధారపడియుండవలెనన్న సూత్రమునకు ఈ తాత్కాలిక ఏర్పాటువల్ల భంగము కలుగదు అని అధికారిత్యా ప్రకటించబడినది.

గృహనిర్బంధమునుండి మైహార్ యువరాజా విడుదల

జబ్బల్పూర్, మే 12: గడచిన 10 రోజులుగా రాజధానిలో బందీగా ఉన్న మైహార్ యువరాజును అతనికి టుంబయును రేవా సంస్థాన పోలీసులు విడిపించి జబ్బల్పూరుకు తీసుకొనివచ్చిరి. భారతప్రభుత్వ సంస్థానశాఖవారి అనుమతితోనే వీరిని విడిపించడమైనది. సంస్థానపు అడ్మినిస్ట్రేటరు (పరిపాలనాధికారి) పూర్వపు మహారాజుగారి ఇష్టులందరిని నిర్బంధించెనని, త్వరలోనే తాను సంస్థానమునకు తిరిగి వెళ్ళుటకు వీలుపడగలదని ఆశించుచున్నానని, యువరాజా చెప్పెను.

ఎన్. ఎస్. బుస్

న్యూఢిల్లీ, మే 12: పశ్చిమ భారత, సౌరాష్ట్ర సంస్థానములకు ప్రాంతీయ కమిషనర్‌గా పనిచేయుచున్న ఎన్. ఎస్. బుస్ సంస్థానశాఖ సంయుక్త కార్యదర్శిగాకూడ నియమింపబడినాడని విశ్వసనీయముగా తెలియచ్చినది.

బొంబాయిలో చేరిన సంస్థానములు

భూమిశిస్తు రెమిషన్

బొంబాయి, మే 12: రాష్ట్ర-సంస్థాన సమ్మేళనోత్సవమునకు జ్ఞాపకచిహ్నముగా, బొంబాయిలో ఇటీవల చేరిన సంస్థానములన్నిటియందును భూమిశిస్తులో రెమిషన్ ఇచ్చుటకు రాష్ట్రప్రభుత్వము నిర్ణయించెనని నేడొక ప్రకటన జరిగెను.

ఇందూర్‌లో హిందీ

ఇందూర్, మే 12: సంస్థానోద్యోగులందరు హిందీ నేర్చుకొనవలెనని ఇందూర్ ప్రధానమంత్రి నేడొక ఉత్తర్వు చేసెను.

శ్రీ కే ఎం. మున్షీ

న్యూఢిల్లీ, మే 12: హైదరాబాదులో భారతి ఏడంటు జనరలు శ్రీ కే. ఎం. మున్షీగారు సంస్థానశాఖ మంత్రి సర్దార్ పటేలుగారితో ఇమాలో చనలు జరిపి మహారాష్ట్రుడి నేడిచ్చటికి తిరిగివచ్చిరి. రేపు మరల హైదరాబాదుకు బయలుదేరి వెళ్లుచున్నారు. హైదరాబాదులో కొన్నాళ్లుండి మళ్లీ గారు వారంరోజులు విశ్రాంతి పొందుటకుగాను ఉదకమండలము వెళ్లదరని అనుకొనుచున్నారు. అ. ప్రె.

బ్రిటిష్ ప్రజా పత్యానికి స్వస్తి

(1-వ పేజీ తరువాయి)

తోవాలని ప్రయత్నిస్తున్నారు. పాలస్తీనాలోని యూదులందరూ సిద్ధం కావలసినదని షెల్ ఎవీవ్ రేడియో నిన్నరాత్రి ప్రకటించినది. జెరూసలెంలోని లక్షమంది యూదులు బండాలతో నిరాఘాటంగా ఊరేగింపులు జరుపుకుంటున్నారు.

సమితి నిర్ణయం

పాలస్తీనాను విభజించవలసిన సమితి శాస్త్రీయంగా పరిపాలించవలెనన్న ప్రతిపాదనను, అరబ్బులు, యూదులు భరువుతోసివేయటంవలన కేరళం ఇరుపక్షాలకు రాజీచేసే నిమిత్తం ఒక తటస్థవ్యక్తిని హైకమిషనర్‌గా తక్షణం నియమించమని అమెరికా ప్రతిపాదించినది. సమితి ఈ తీర్మానానికే అంగీకరించ వచ్చునని తెలుస్తున్నది.

ట్రూమన్ ఆలోచన

నిన్న అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ విదేశాంగమంత్రి మార్షల్‌తో పాలస్తీనా విషయమై చర్చించాడని తెలుస్తున్నది. ఈచర్చ జరిగిన కొద్దిసేపటికే అమెరికన్ ప్రతినిధి, ఇరుపక్షాలకు రాజీ కుదిర్చే నిమిత్తం తటస్థవ్యక్తిని హైకమిషనర్‌గా నియమించమని సమితికి ప్రతిపాదించాడు. యూదుఏజన్సీ అధ్యక్షుడూ, పాలస్తీనా యూదురాజ్యానికి భవిష్యత్ప్రధానీ, అయిన డేవిడ్ బెన్‌గురియన్‌కు ఒక రహస్యలేఖను పంపాడని తెలుస్తున్నది.

మార్షల్ ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

ఇకముందు కూడా అమెరికాతో ఇటువంటి సుహృద్భావాన్నే కలిగి వుండటానికి రష్యా ప్రయత్నిస్తుంది". అని మాలటోవ్ అన్నాడు. దీనికి రష్యా ఎంత పరకూ ప్రయత్నిస్తుందో ప్రపంచమంతా పరిశీలించ గలదు."

బెవిన్ వ్యాఖ్యానం

లండన్, మే 12: అమెరికా, రష్యాలు ప్రత్యేకంగా సంప్రదింపులు జరపాలన్న మాలటోవ్ ప్రతిపాదనను మార్షల్ నిరాకరించి నందుకు లండన్ పెద్ద సంతోషాన్నే మీ ప్రదర్శించ లేదని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. రష్యా, అమెరికాలో, ఇతర దేశాలతో సంబంధం లేకుండా, తమలో తామే పరిష్కరించుకునే ప్రమాదం తప్పినందుకు వచ్చిన సంతోషంకన్నా, కొరియా, బెర్లిన్, మొదలైన సమస్యలు మరింత విషమంగా పరిణమించ గలదన్న భయం బ్రిటనులో ఎక్కువయింది. భద్రతా మండలి, బెర్లిన్ పాలన సంఘం, మొదలైన సంయుక్త సంస్థలు ఈ సమస్యలను పరిష్కరించ గలవని లండన్‌లో ఎవ్వరూ అనుకోటంలేదు. కామన్సు సభలో బెవిన్ చేసిన ప్రకటనవలన, అమెరికా, రష్యాలు విడిగా సంప్రదించే అవకాశాలు లేనట్లు స్పష్టమవుతున్నదని అంతా అభిప్రాయ పడుతున్నారు.

బెవిన్ ఈవేళ కామన్సుసభలో ఈ క్రింది విధంగా వ్యాఖ్యానం చేశాడు.

"ఈ సంప్రదింపులు జరుగుతున్నదని, నిన్న రేడియోలో విశేషరకూ నాకు తెలియదు. కాని రష్యాతో నాకుగల అనుభవాన్ని పట్టి నేనొక అంశాన్ని నిర్మొహమాటంగా చెపుతున్నాను. ఉభయపక్షాల మధ్యనూ గల పరస్పరామనాలనూ, భయాలనూ, తొలగించకపోతే, ఎన్ని సమావేశాలూ, సంప్రదింపులూ, జరిగినా ప్రయోజనం ఉండదు. కాని రాజనీతి సమర్థించి, అమెరికన్ ప్రతిపాదనకు రష్యా తన జవాబును రహస్యంగా పంపక, రేడియోలో ప్రకటించటమనేది, ఈ సంప్రదింపులను, అనుమానాలనూ, పోగొట్టటానికి ఎంతమాత్రము ఉపయోగించదు.

కాని ఈ అనుమానాలు తొలగిపోయేటందుకై, పశ్చిమ రాజ్యాలను కానీ, ఇతరులను కానీ, తమ ఆశయాలనూ, ఆదర్శాలనూ కదులుకోమని నేను చెప్పను. ప్రపంచమంతా శాంతినే కోరుకున్నారు. దానికి అడ్డుపడుతున్నది కమ్యూనిస్టులే నని నా అభిప్రాయం.

అన్ని విషయాలమీదా, ఉభయపక్షాలూ, ఒడంబడికకు వచ్చినా, రాకపోయినా రెండు సంగతులు మాత్రం ఖాయంగా జరిగి తీరుతవి. యూరపు పునర్నిర్మాణ కార్యక్రమము (మార్షల్ పథకం), పశ్చిమ యూరపులోని 5 రాజ్యాల సమాఖ్య—ఈ రెండే నిర్వివాదాంశాధారితీరుతవి."

విశాఖపట్నం ఆస్పత్రి

విశాఖపట్నంలో కింగ్‌జార్జి ఆస్పత్రిలో ఎమ్మెస్సీయంత్రం కొరకు సుమారు 65,000 రూపాయలు మంజూరుచేసిరి.

శ్రీ ఎన్. కంఠిప్రసాదుగారు, ఆంధ్ర మంత్రి కౌన్సిలు సభలు 12 వ తేదీ రాత్రి కూలుకుడి ఎదిరి.

కమీషన్ వ అభ్యంతరపెట్టక

షేక్ అబ్దుల్లా ఉపన్యాసం

శ్రీనగర్, మే 12: జమ్ము ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా నేడు ఉపన్యసించుచు ఇట్లనెను: భద్రపరిలి తీర్మానమును కాశ్మీర్ నిరాకరినది; కాని ఇక్కడి స్థితిగతులను పరిశీలించుటకు ఎవరైన వచ్చుచో మేము వారిని తప్పక స్వాగత మిత్తుము. ఇతరులనుండి కప్పిపుచ్చవలసిన దేదియు మనకు చేయలేదు. వాస్తవమునకు నేడే ఒక పరిశీలన భద్రతామండలిని దర్శింపుమని కోరియుంటిని. కాశ్మీర్ ప్రజలలో షేక్ అబ్దుల్లాను గాని ఇండియాను గాని బలపరచువారు ఒక్కరూ లేరని జమ్ముకాశ్మీర్ 10 వేలమైళ్ల దూరమునుండి పెట్టెబేడాలు పెట్టుట నిష్ప్రయోజనము. అబ్దుల్లా రాజ్యము చేయుచుండగా, ప్లెబిసైట్ నిష్పక్షపాతముగా జరుగజాలదని వారు అనుచున్నారు. ఇది పట్టి విత్తింపవాదము; అధికారములోనుండి అట్లనిని తొలగించినగాని ఎన్నికలు నిష్పక్షపాతముగా జరుగజాలవని కన్సర్వేటివులు వాదించుచున్నారా? అమెరికాలోగాని బ్రిటన్‌లోగాని ఎక్కడా అరలంబించని విధానమును కాశ్మీర్‌పై ఎందుకు విధించవలెను?

శాంతి పరిస్థితులలో ప్లెబిసైట్ జరిపిన యెడల ఫలితము తమకు ప్రతికూలముగా పరిణమించగలదని భయమొందుట చేతనే, పాకిస్తాన్ దుండగీకులను కాశ్మీర్‌పైకి పురికొల్పినది.

విజయవాడకు మదరాసు ప్రధాని లాక

కమ్యూనిస్టు దురంతాల విచారణ

(స్వకీయవిలేఖ!)

విజయవాడ, మే 13: మదరాసు ప్రభుత్వ ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియారుగారు పోలీసు ఇనస్పెక్టరు జనరల్ సి. కె. విజయరాఘవన్, పుల్లారెడ్డిగార్లతో నేటి ఉదయం యిక్కడకు వచ్చిరి. నార్తుకేంజి పోలీసు డి. ఐ. జి. జె. దేవసహాయం, కె. సాంబశివరావు నాయుడుగార్లు ప్రధానికి స్వాగత మిచ్చిరి. విజయరాఘవన్, పుల్లారెడ్డి, దేవసహాయంగార్లు మునగాల పరిస్థితులను స్వయంగా తెలిసికొనుటకు వెళ్ళిరి. కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టులు జరుపుచున్న దురంతముల యథార్థపరిస్థితిని తెలిసికొనుటకు ప్రధాని స్థానిక కాంగ్రెసుప్రముఖులతో సంప్రదించుచున్నారు.

యం. యస్. యం. రైల్వేలోగండ్లు

మదరాసు, మే 13: రేణిగుంటకు సమీపంలో నగరి, వేపగుంట స్టేషనుల మధ్య అమిలవర్షాలవల్ల యం. యస్. యం. రైల్వే మైనుమీద నీరు ప్రవహించినందున బంగ్లాకాకపోకలకు ఆలస్యం కలిగినది. నిన్న సాయంత్రం మదరాసునుండి రాకలసిన బొంబాయి ఎక్స్‌ప్రెస్‌బండి రేణిగుంటలోనే ఆగిపోయింది. రైలుమార్గమును బాగుపరుచుటకై రైల్వే అధికారులూ ప్రాంతానికి వెళ్లినారు. నిన్నరాత్రి మదరాసునుండ

నమైన శిరోజముల రహస్యము
ఫ్రాగ్రంటో
బ్రైనోలిన్
హెయిర్ఆయిల్ (రిజిస్టర్డు)

యుగయుగములనుండి స్త్రీకి తన తలకట్టే శోభను 'హోజు'ను ఇచ్చుచుండినది. స్త్రీ తన కేశసౌందర్యంచేత నాకర్షింపుటయే కాదు, తలకట్టు తీరును బట్టి ఆమె గుణరూపముగూడ నిర్ణయమగును. బ్రైనోలిన్‌లో అనేక వనమూలికలు చేరియుండుట వల్ల ఇది కేశపోషణకు, అభివృద్ధికి ప్రశస్తమైనది.
దీనిని ప్రతిదినం ఉపయోగించి నిగనిగలాడుతూ, అందమైన శిరోజములు ఎదిగటం గమనించండి. ఇది చల్లగా ఉండి మెదడుకు హాయినిచ్చుటయేగాక చుండును, జుట్టురాలిపోవుటను నివారించును. మా నూనె కొనువారికి పీఠరోగాదు, ఒక రంగు దువ్వెన, ఒకరిచ్చిన బహుమతిగా యివ్వబడును.
ఇండియన్ - ఓవర్‌సీస్
అరోమాట్రేడర్సు
ఫ్రాగ్రంటో హౌస్,
థేత్‌వాడీ మెయిన్‌రోడ్డు, బొంబాయి.
దక్షిణ ఇండియాకు ఏజంటు : టి. వి. రామానుజులు నాయుడు & బ్రదర్సు, క్లాత్‌మర్చంట్స్, తిరుచినాపల్లి, అంధ్రదేశమునకు ఏజంట్లు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజన్సీస్, కెజవాడ.

ప్రకటన

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, బొంబాయిలోని మెసర్సు అపోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్ పేర రిజిస్టరు కాబడిన మెసర్సు నెల్లిమర్ల జూట్‌మిల్సు కంపెనీ లిమిటెడ్‌వారి నిగూఢ వివరములుగల తెలివరీ ఆర్డరులో ఎవరైనను వ్యవహరించినయెడల వారి స్వంత బాధ్యతమీద వ్యవహరించినవారగుదురు.

"Delivery Order No. 8565 Dated 31-1-48 for 200 Bales=1,00,000 Bags D. W. Cements 29X18 unhd on Selv. 20 oz. for 29X20 hd. on Selv. 8X9, Plain Ex. 29" wide cloth, Single Sewn, Iron Bound. 500 bags flat."

మూర్‌లిమోర్ అండ్ కంపెనీ లి.
మేనేజింగ్ ఏజంట్సు
28 బర్లింగ్‌టన్ స్క్వేర్, కలకత్తా.

కావలెను

పశ్చిమ గోదావరిజిల్లా, నరసాపూరులోని తెయిలర్ హైస్కూలులకు ఇద్దరు ఫిజిక్సు యెడ్యుకేషన్ టీచర్లు (వై. ఎం. సి. ఏ. ట్రెయిన్డు) కావలెను. లోకల్‌బోర్డు స్కేలు ప్రకారము జీతము. గవర్నమెంటువారి ప్రకారము కరువుభత్యము మొదలగునవి. 1948 మే 25 వ తేదీలోగా కలెక్టరుగారికి దరఖాస్తులు పంపవలెను.

మనవి

మా వర్తకమహాశయులకు,

కొనుగోలుదారు రెపరైన జె. డబ్ల్యు. ఏపోవారి బ్రైవ్ బానిక్ పిల్లలకు గుణముచేయలేదనిన వారికి డబ్బు వాపసు యిచ్చి రసీదు తీసుకొనిన దానిని మాకు పంపినచో, ఆ డబ్బు తమకు చేర్చెదమని తెలియజేయుచున్నాము.

ఏజెంట్సు : వి. యస్. నారాయణ సన్సు,
హెడ్డాఫీసు : కాకినాడ.

ఆచార్య రంగాగారి సరిహద్దు సంచారము

గ్రామరక్షణదళములలో విరివిగా చేరవలెనని ఉద్బోధన

("ఆంధ్ర పత్రిక" విలేఖరి)

కర్నూలు, మే 12 : "సరిహద్దు గ్రామములలో గ్రామరక్షణదళముల నేర్పరచి ప్రజలపై ఇంత ఉత్సాహము, శ్రద్ధతీసికొన్న కర్నూలుజిల్లా కలెక్టరు యస్. ఆర్. బంగారాపును, తదితర ప్రత్యేక సరిహద్దు అధికారులకును నా అభినందనములు. నిజాంనుండి వచ్చు దండయాత్రల నెదుర్కొనుటకు, ఒక్క కృష్ణాజిల్లాలోనేగాక, కమ్యూనిస్టు గూండాల నరికట్టుటకైనను ఆంధ్రదేశమందలి ప్రతి పల్లెలోనూ ఇట్టి గ్రామరక్షణదళముల నేర్పరుపవలసినదని నేను ప్రభుత్వమును కోరుచున్నాను" అని కాంగ్రెస్ కార్యాలయ కమిటీ అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగా నేడు హైదరాబాదు సరిహద్దుప్రాంతములలో రెండురోజులు సంచారంచేసి గత సాయంత్రం నందికొట్కూరు తాలూకాలోని ఎల్లాలగ్రామమునందొక బహిరంగ సభలో అన్నారు.

ఆచార్య రంగా 10 వ తేదీన జూన్ వచ్చారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు జి. రామిరెడ్డి, ఆంధ్రరాష్ట్రీకిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి బాలిరెడ్డి, నిర్వర్తి వెంకటసుబ్బయ్య, నాగప్ప (యస్. ఎల్. ఏ. ల) (ప్రభృతులు వారికి అక్కడ స్వాగతమిచ్చిరి. రంగాగారు, వారి పరివారము కర్నూలుకు రెండుమైళ్ళ దూరములో తుంగభద్ర ఒడ్డునవున్న మామిడిలపాడునకు వెళ్ళి అక్కడ నదినిదాటి పంచలింగాలకు వెళ్ళిరి.

కరెంటుగు సప్లయిచేసిన లాంతరులు, తుపాకులు ధరించివున్న గ్రామరక్షణదళములను చూచి, రంగాగారు చాల మెచ్చుకొని, హైదరాబాదీ గూండాల నెదుర్కొనుటకు అందరును ఈ దళములలోచేరి సర్వదా సాయుధులైయుండవలెనని హెచ్చరించిరి. ఆ మరురోజున పడ్డిమాను, పెంచకొండ గ్రామములకు రంగాగారు వెళ్ళిరి. ఈ రెండును కొంతకాలమునుండి రజాకార్లదాడికి గురియైనవి. తరువాత పీరాపురము, సంగమేశ్వర ప్రాజెక్టు ప్రదేశము, కూడా వారు దర్శించిరి. ఈ అన్నిచోట్లను వారు బహిరంగసభలుచేసి గ్రామస్థులలో ధైర్యము పురికొల్పిరి.

నందిగామ తాలూకాలో
పర్యటన

లింగాల, మే 9: శ్రీ ఎన్. జి. రంగాగారు నందిగామ తాలూకాపర్యటనలో కంచికచర్ల, పరిటాల, జుజ్జూరు అన్నవరం, తొన్నలగడ్డ గ్రామములను సందర్శించి ఇచ్చటికి వచ్చిరి. వారిలో ఇష్ట హింపట్నంలో రంగాగారు మహాత్ముని శిలావిగ్రహాన్ని ఆవిష్కరించిరి. శేలబాపయ్యగారు జాతీయపతాకాన్ని నువేవిరి. ఇచ్చట జరిగిన బహిరంగ సభలో రంగాగారు రుపన్యసించుచు ప్రభుత్వ సంస్థానాల ప్రపంచంలో, శాంతి స్థాపించబడాలంటే మహాత్ముని నిత్యే అహింసా ధర్మసూత్రాలే శరణ్యమని, ఈ ఆశ్చర్యకరమైన ప్రపంచంలోని విభిన్నరాజ్యాలు గుర్తించాయని మనం ఆయన బోధనలను ఆదేశములను అర్థంచేసుకొని ఆచరణలో పెట్టుట మన విధి అని అనిరి.

హైదరాబాదు పరిస్థితులను వివరిస్తూ అచట కమ్యూనిస్టులు రజాకార్లతో మమేకమై అమాయక రైతులూ ప్రజలపై చేయుచున్న అత్యాచారాలను తీవ్రంగా ఖండించి నిజాం నవాబుఆటలు యింకెంతకాలమో సాగబోవని, స్వాతంత్ర్య సిద్ధించిన నిజాం ప్రజలపై కంట్రోలు కాంగ్రెసు నాయకత్వాన, సాగిస్తున్న స్వాతంత్ర్యసమరం కొద్ది వారాలలోనో, నెలలలోనో ఫలిస్తుందని, నిజాంప్రజలు ప్రజారాజ్యం స్థాపించుకొనుటకు భారతప్రభుత్వం సంపూర్ణ సహకారమిస్తుందని అన్నారు.

మదరాసు ధరలు

మదరాసు, మే 13 :

బంగారు-బండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్సులాక్సుతో సహా రు 75-4-0 పెట్లా బంగారు తులం 118-8-0 మూసబంగారు 116-4-0. నిమబండి తులం 100-కి (రెడి) 180-0-0 తులం బెండి 1-13-0.

పంచదార

2 అందరు "అరినగర్" రు. 106-4-9
"కూబా"(100పౌండ్‌ల ఒకమూట 47-2--9
హోలసేటు రు. 106-8-9
"[illegible]" 105-2-9

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 12 :

మే మొయిదా ధరలు

నేటి ప్రారంభం	పెల	37.00
నిన్న		37.20
,, ముగింపు	పెల	37.43
నిన్న		37.07

మిరియాలగూడ తాలూకాలో రజాకార్ల దౌర్జన్యములు

ఆంగ్లో-ఇండియన్ సైన్యమును సమకూర్చుటకు ప్రయత్నములు

మద్రాసు, మే 12 : నల్గొండ జిల్లాలోని మిరియాలగూడ తాలూకాలో కమ్యూనిస్టులు కొంతమంది ఒక రజాకార్ను హత్యచేసిరని ఇటీవల వదంతులు బయలుదేరినవి; ఈ వదంతులను విని కోపపడుకొనిన రజాకార్లముఠా ఒకటి, సంస్థానపోలీసుల సహాయముతో కోటిపల్లి, పాలపూడు, నూరెండెంటూర్లు గ్రామములపై దాడిచేసి అనేక గృహములను తగులబెట్టెనని; అనేకమంది గ్రామస్థులను చావబడ్డారని; ఆదీగాక ముఖ్యముగా కోటిపల్లెలో దృష్టకాయములుగా కనిపించిన గ్రామస్థుల నందరిని పట్టుకొని నిర్బంధములో నుంచిరి.

ఈసంఘటన జరుగుటకు పూర్వము, ముఖేష్ పోలీసుఠాణాకు చెందిన ఒక హెడ్ కాన్‌స్టేబుల్ నాయకత్వమున రమారమి 150 మంది రజాకార్లు చీకాల, పిల్లర్లంపల్లి గ్రామములపై దాడిచేసి గ్రామస్థుల చరాస్తి అంతేయూ దోచుకొనిరి. రజాకార్లను ఎదిరించిన గ్రామస్థులు తుపాకి గళ్ళకు బలిఅయినారు; పలువురికి ప్రాణములు పోయినవి; మరికొంతమందికి తీవ్రముగా గాయములైనవి. గతవారం రజాకార్లు మలక్పూర్ అనుగ్రామమునూ, వీరి పరివారాలూ కోహీర్ స్టేషనూ నాశనము చేసెనని తెలియవచ్చినది.

రజాకార్లు "శాంతి ఉద్యమము" నకు 26 వేలమంది ఉపాధ్యాయులను నియోగించుటకై సంస్థానప్రభుత్వ విద్యాశాఖవారు ఇటీవల జారీచేసిన ఉత్తర్వును ఖండించుచూ హైద్రాబాదు బ్యాక్వర్డ్ కాంగ్రెసువారు ఒక తీర్మానమును కావించినరని తెలియుచున్నది.

ఇదివరకు నూటికి నూరుపాళ్లు ఆంగ్లో-ఇండియన్‌ల మయముగానుండిన సంస్థాన సహాయ సైన్యమును (ఆక్సిలియరీ ఫోర్సు) పునర్నిర్మించుటకు పన్నాహములు జరుగుచున్నవనికూడ తెలియవచ్చినది.

సంస్థానములో ఆంగ్లో - ఇండియన్‌ల జనాభా 4 వేలకరకు ఉండును. వీరిలో అధికభాగమును సైన్యములోకి చేర్చుకొనవలసినని అధికారులు ఆశించుచున్నారు; కాని 'ఆయితే, ఆంగ్లో-ఇండియన్‌లకు సంస్థానప్రభుత్వముయొక్క చర్మలకు మద్దతు ఇవ్వబడునని అంతేగా ఉద్యోగులు చెప్పుట కనిపించుటలేదు.

షోలాపూర్ జిల్లాలో దండగుల అగడములు

బొంబాయి, మే 12: బొంబాయి ప్రభుత్వము నేడీ ప్రకటన కావించెను: షోలాపూర్ జిల్లాకు చెందిన బర్సీతాధా తాలూకాలలో హైద్రాబాదు సరిహద్దు నంటిఉన్న కొన్ని గ్రామములపై హైదరాబాదు దండగీళ్ళు ఇటీవల కావించిన దాడులను గురించి వివరముగా వృత్తాంతములు తెలియవచ్చినవి; ఈ వృత్తాంతములనుబట్టి, ఈ దాడులన్నియూ పూర్వ నిర్ణీతమైన కార్యక్రమము ననుసరించి జ్ఞానప్రకారము నిర్వరింపబడినవనియూ, దండగీళ్ళు హైశాలికమైన ఆనందముతో ఘోరముగా చిత్రవధలు కావించిరనియూ తెలియుచున్నది. ఏప్రిల్ 25 వ తేదీన, నాయుధులైన అరబ్బులు మాధాతాలూకాలోని అందర్‌గాంక అను గ్రామముపై దండెత్తివచ్చి మూడు వైపులనుంచి ఏకకాలమునందు కాల్పులుజరిపిరి.

తమకు నిప్పు తెచ్చుకొనుటకు ఇచ్చిన స్త్రీలకూ, నది ఒడ్డున పనిచేసుకొనుచున్న గ్రామస్థులకూ లక్ష్యముగా పెట్టుకొని అరబ్బులు ముమ్మరముగా కాల్పులు జరిపిరి. ఒక స్త్రీ పన్నులో నుండు తగిలి అక్కడనే మరణించెను. ఇద్దరు పురుషులకూడ ప్రాణములు కోల్పోయిరి; ఇద్దరు స్త్రీలకు ఇద్దరు పురుషులకూ గాయములైనవి. కాల్పులు నిర్విరామముగా ఒక అరగంటసేపు జరిగెను.

పొలములో దాచుకొని ఉన్న ఒక పురుషుని అరబ్బులు పట్టుకొనిపోయిరి. తరువాత ఏప్రిల్ 27 వ తేదీన బర్సీ తాలూకాలోని అల్లాపూర్ అను గ్రామముపై 50, 60 మంది దండగీళ్ళు దాడిచేసిరి. ఈ గ్రామములో పురుషులుకూడా ఉన్నారు. దండగీళ్ళు నిర్విచారముగా కనిపించినవారందరిమీదను కత్తులు దూసిరి: ఈ దాడిలో 4 గురు మరణించినట్లున్నారు, మరి నలుగురు గాయపడినట్లున్నారు సంగతిని చదివినది.

గ• నీళ్లు కావలెనని పంపబడిన స్త్రీలు ఇద్దరు: ఊరిలో మగజనులందరూ ముసలివారయినా గృహములలోనే యున్నవి. కనుక ముసలి గ్రామస్థులకు కత్తులు పట్టుకొని తోరణములకూ పురుషులకూ కూడా గడ్డిపరకలు చేయుచున్నవి. అక్కడ తోటలు తోటలున్న ఆలాపైనుండి మంటలు గలిసిపోయినవి. స్థానిక ఉద్యోగులు పోలీసులకు వారికి తగిలించేసే సహాయము చేయుటకు పూనుకున్నారు.

మిరియాలగూడ తాలూకాలో రజాకార్ల దౌర్జన్యములు

వస్త్రంధరల పెరుగుదల: వర్తకుల అన్యాయం

కొనుబడి తగ్గించాలని ప్రజలకు ప్రభుత్వ విజ్ఞప్తి

చెన్నపురి, మే 12 : వస్త్రంపై కంట్రోలు తొలగగానే ధరలు బాగా పెరిగిపోయినందుకు, ఈ సందర్భంలో పౌరులు, వర్తకులు వస్త్రపు అనుచితముగా ఉన్నదని ప్రభుత్వం అభిప్రాయపడుచున్నందుకు, ధరలు తగ్గించుకు వస్త్రం కొనబడిని బాగా తగ్గించవలసిని ప్రభుత్వం ప్రజలను విజ్ఞప్తి చేయుచున్నది. ప్రభుత్వ ప్రకటనలో ఈ క్రింది వివరాలు తెలుపబడినవి.

వస్త్రంపైన, నూలుపైన కంట్రోలు ప్రభుత్వం తొలగించగానే ధరలు బాగా పెరిగిపోయినవి. ముఖ్యపట్టణాల ధరలు, కార్మికుల వేతనాలు మొదలైన భిన్నమైన అంశములను బట్టి చూచినట్లయితే ఈ ధరల పెరుగుదల అనుచితమనీ, అనవసరమనీ, ప్రభుత్వం అభిప్రాయం. కంట్రోలు తొలగించుటకు ముందు జరిగిన సమావేశంలో పౌరులు, వర్తకులు ప్రభుత్వానికి చేసిన వాగ్దానమును అతిక్రమించినట్లు ప్రభుత్వం గుర్తించింది.

కంట్రోలు తొలగించిన తరువాతకూడా ఈ రాష్ట్రంలో చాలినంత వస్త్రము సరఫరా చేయుటకు ప్రభుత్వం యత్నిస్తూనే ఉన్నది. జనవరినాటికి 1948 మార్చిలో సామాన్య వాడకంకంటె హెచ్చుపరుగుకు ఈ రాష్ట్రంలో ఉన్నట్లు లెక్కలు తెలుపుచున్నవి.

బొంబాయినుంచి సామాన్యంగా నెలకు సరఫరా చేయు 9,355 బేళ్ళ స్థానంలో 11,882 బేళ్ళు వచ్చినవి. నూలు సామాన్యంగా ఇచ్చుటకు మామూలుగా 19,500 బేళ్ళు వచ్చుచుండగా మార్చిలో 16,402 బేళ్ళు మాత్రమే వచ్చినవి. కారణం కోయంబత్తూరు మిల్లులో సమ్మె. ఈ సమ్మె చప్పుడు చల్లారి మైసూరులు ఇవ్వవలసిన చాలా నూలు ఇచ్చినను, బిహారులు మిగుమతిచేసే నూలు అడ్డుకొనుచున్నది.

బంగారు వస్త్రం, నూలువస్త్రాలు లోటవుతుండడానికి కారణం ఈంక నరఫరాలేకపోవుట. అందువల్ల సంటోసే వస్త్రం, నూలు కొని బాధుకోవలసిన అవసరం ప్రజలకు లేదు. ధరలు తగ్గించకూడదు, పౌరులు, వర్తకులు ధరలు గట్టిగా నిలుపుటకు చేసిన వస్త్రంధరలు కొనవద్దని ప్రజలకు ప్రభుత్వం విజ్ఞప్తి. ప్రజలు అట్లు కొనకుండగా ఉన్నట్లయితే వెంటనే ధరలు తగ్గిపోవునని ప్రభుత్వం ఆశిస్తున్నది.

మద్రాసు రేడియో

శనివారం మే 15

మద్రాసు 2:

(41.32 మీటర్లు) ఉ. 7.0 స్వాగతం. 7.10 తెలుగులో వార్తలు. 7.20 కర్నాటకం. 7.30 క. [illegible] 8.0 ఇంగ్లీషులో వార్తలు. 8.15 కర్నాటకం. 8.30 బాలల సందడి 9.0 సంగీతం.

మ. 1.0 మధ్యాహ్నపు 1.30 ఇంగ్లీషులో వార్తలు. 1.40 కర్నాటకం. 2.0 నీడేలు. 2.5 తెలుగులో వార్తలు. 2.15 తమిళ కార్యక్రమం 3.0 సంగీతం.

సా. 4.0 పిల్లలకు (ఇంగ్లీషు) 4.30 కర్నాటకం. 5.0 సంగీతం.

సా. 5.30 యం. ఎస్. సుబ్బులక్ష్మి సంగీతం 6.0 ఇంగ్లీషులో వార్తలు. 6.10 వాణిజ్య ప్రకటనలు. 6.20 మళయాళంలో వార్తలు 6.30 గ్రామస్థులకు 7.15 తెలుగులో వార్తలు. 7.30 కర్ణాటక [illegible] 7.45 [illegible] శంకరశాస్త్రి [illegible] 9.0 ఇంగ్లీషులో వార్తలు. 9.15 [illegible] పాయం. 9.30 కర్నాటకం. (మద్రాసు 1 లో వి. వి. సి. వార్తలు) 9.40 కర్నాటకం) 10.0 కర్నాటకం. 10.30 సంగీతం.

ఇతర కేంద్రాలు

ఢిల్లీ (392.6 మీటర్లు) సా. 5.40 అబ్బాస్ ఖాన్ ఘజల్. 6.30 [illegible] బాయి [illegible]. 7.15 ఉస్తాద్ బుందూఖాన్ సారంగి. 9.40 [illegible] ఇంగ్లీషులోనూ. 10.45 [illegible].

ఢిల్లీ (41.15 మీటర్లు) సా. 7.5 [illegible].

బొంబాయి (244 మీటర్లు) ఉ. 8.30 వి. వి. సర్వీ 9.0 [illegible] సా. 4.20 [illegible]. యస్. [illegible]. 6.15, రాత్రి 10.30 [illegible] కర్ణాటకం.

లక్నో (280.5 మీటర్లు) ఉ. 8.30 వి. వి. సర్వీ. మ. 12.30 [illegible]. 6.45 [illegible]. 8.15 [illegible] సంగీతం. [illegible].

కరాచీ (221.4 మీటర్లు) సా. 7.15 [illegible].

పెషావర్ (295.3 మీటర్లు) ఉ. 8.40 రాత్రి [illegible] 8.0 [illegible] "[illegible]" [illegible] సంగీతం. 9.45 రాగరంజని.

టెండరు

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే.

దిగువ స్టేషనులవద్ద "శిబ్బంది క్వార్టర్సు కట్టుట" నిమిత్తము ఎం అండ్ ఎస్ ఎం రైల్వే చీఫ్ ఇంజనీరుగారిచే, 1948 జూన్ 7 వ తేదీ సోమవారము జరుగు 12 గం. కి వర్షము విడిగా సీలువేసిన కవరులలో టెండర్లు తీసికొనబడును.

నెలు 13 పనిరూపాయలవరకున చెల్లించి దరఖాస్తుచేసినచో, టెండరు పారములు, ఇతర వాక్యములు పంపబడును.

టెండరు 1 కి రు. 600/- ల వంతున డుం డుగా దరావతు స్థిరముగా కట్టవలెను.

పని మొత్తం విలువసుమారు రు. 1,29,000/-



బాగా పనిచేయుటకు పెలికో సీలింగ్ ఫ్యానులు

వివరములకు :
గార్డన్ వుడ్‌రాఫ్ & కో, (మద్రాసు) లి॥ 1/21. నాడ్తు బీచి రోడ్డు, జి. టి. మదరాసు.
No. 2

అన్నిరకాల రుద్రపు మిషన్‌లకు తగినసామాను లున్ను పైలరుకత్తెరలున్ను చూచవద్ద దొరకును.



ఎస్. జాఫర్ అలీ అండ్ కంపెనీ,
(ప్రధాన టూలు ప్రక్కన)
98. బ్రాడ్వే. : మద్రాసు.

జే ఎంజనీరింగ్ వర్క్స్

లిమిటెడ్, కలకత్తా వారి

'ఉషా'

సీలింగ్ మరియు టేబిల్ ఫ్యానులు

(ఏ.సి గాని డి.సి గాని) దొరకును.

వివరములకు దిగువ ఏజంట్లను వ్రాయుడు :

అలయిడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్.,
హెడ్డాఫీసు : 120, ఆర్మీనియన్ స్ట్రీట్.
మద్రాసు. 1.

వేలం అమ్మకం

సాలూరు ఎస్టేటు, సాలూరు

కోర్టువారు సేనేజ్‌మెంటులో యున్న విశాఖపట్నం జిల్లా, సాలూరు ఎస్టేటు యిల్లు, ఫారెస్టు గేట్లు, నంతలు, గుత్తనున్న 13 పని లికి సాలూరు సమస్థానం మేనేజరు వారివలన తే 24-5-1948 దీని మధ్యాహ్నం 3 గంటల్కు సాలూరు మకాంలోను, తే 28-5-48దీని మధ్యాహ్నం 3 గంటల్కు మర్రిపాడు మకాంలోను వేలం వెయబడును. గాన కావలసినవారు వచ్చి పాడవచ్చును. వివరములకు యస్టేటు మేనేజరు సాలూరు అని వ్రాయవచ్చును.

ఎం. ఏ. రహీం,
మేనేజరు.

కావలెను

శ్రీ బ్రజంగ్ జాబ్ మిల్స్ డిస్పెన్సరీ (గుంటూరు)లో పట్టభద్రుడు అనుభవగలవియు, గవర్నమెంటు పరీక్షయు ఉత్తీర్ణుడైనట్టియు, ఆలోపతిక్ కంపౌండరు కావలసియున్నారు. దరఖాస్తులు సదరు మిల్లు మేనేజరుగారికి పంపవలెను.

స్త్రీలకు: నెలలకొద్ది ఆగిపోయిన బహిష్టు "రితుస్రావ" వారితే వస్తుంది. 24 గంటలలో గుణమిచ్చును. అరీదు రు.3/-. వి.పి.13 అణాలు. సంతానగ్రహిని "ఉదయిని" విరోధాయమైనది. శాస్త్రరీతిని రు 5/- తాత్కాలికమునకు రు 2,8/- వి.పి. 13 అణాలు.

Kaviraj S. K. Chakravorty, (A- F-)
Bharati Oushadhalaya-
126/2 Hazra Road Calcutta-26

స్టాకిస్టులు :
మిర్జా అండ్ మిల్లర్. 157. బ్రాడ్వే. మద్రాసు.

NO. 4 OF A SERIES

ఒక ఉద్యమమునకు స్మారక చిహ్నము

"బ్రిటిషు సరుకులు బహిష్కరించండి." "విదేశీసరుకులు బహిష్కరించండి." "భారత దేశవస్తువులు కొనండి. భారతీయులై ఉండండి." "భారత పరిశ్రమలు ప్రోత్సహించండి." ఈ నినాదాలు 1930 ప్రాంతంలో ఆచేశభారతమైన యుద్ధపు సంరంభపై ప్రజ్వరించి మిన్నుముట్టి దేశంలో అన్ని వృత్తులలోనూ గాఢముగా హత్తుకొన్నవి. దేశభక్తులను, స్త్రీలను, బ్రహ్మచారులను ఏల్లరను ఒకే విధముగ పులకింపజేసినవి. వారి హృదయములలో గాఢంగా నాటుకొని వారిని కార్యశూరులను చేసినవి. తత్ఫలితముగ మన స్వాతంత్ర్యపోరాటమున ఒక నూతన దృక్పథము, నూతన చైతన్యము, నూతన శకము దృగ్గోచరమయ్యెను

ఈ గొప్ప స్వదేశీ ఉద్యమ ప్రభావమునకు గురియైన దేశభక్తులగు వ్యాపార ప్రముఖులలో కీ. శే. సేఠ్ నారసీ మోండే గారొకరు. దేశీయ పొగాకు పరిశ్రమకు గల అవకాశములాయనను ఆకర్షించగా ఆ నూతన మార్గమునుసరించి, అతను 1930 లో గోల్డెన్ టొబాకోకంపెనీని స్థాపించెను.

ఈ పరిశ్రమలో భారతదేశమందలి దేశీయ సంస్థ లన్నిటిలోను పెద్దది.

GT 144 Greens' Advtg.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Kesari Press, No. 7, Thambu Chetty St., G. T. Madras.

కమ్యూనిస్టుల ప్రభుత్వ వ్యతిరేక చరలు

రాష్ట్ర వ్యవసాయకూలీ సంఘ కార్యవర్గం ఖండన

విజయవాడ, మే 11: ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ సంఘ కార్యవర్గము 9-న ఇచ్చట సమావేశమై ఈక్రింది తీర్మానములు చేసెను.

నూతన సంవత్సరమునకు భర్చు రూ 16,600 అంచనా వేసి ఉభయమును చందాలు రూపమున వసూలుచేసి భర్చుపెట్టుటకు తీర్మానించవలసినది.

ఆంధ్రరాష్ట్రములో ముఖ్యముగా కృష్ణాజిల్లా గ్రామాధికారులలో కమ్యూనిస్టులు అమాయక పేదరైతులు వ్యవసాయకూలీలతో దౌర్జాటుతో చేయు ప్రభుత్వ వ్యతిరేక కుట్రకు జాతీయము మధ్యలను గల కమిటీ వారు గట్టిగా ఖండించుచు, అట్టి చర్యలను వెంటనే ఆపివేయవలెనని కోరుచు పేదరైతులు వ్యవసాయ కూలీలు అట్టి చర్యలకు దోహదమివ్వకూడదని వారికి విజ్ఞప్తిచేయవలసినది.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గము బహిరంగ ప్రకటించిన వ్యక్తులెవరో తెలిసికొని వారిపేరిట తగినచర్యను విధానమును చేయుటకు వి. సి. కేశవరావు, సూతిక్కి సాంబశివరావు, బాలాడిపోలెళ్ళ, నరేంద్ర వెంకటసుబ్బయ్యగార్లను నియమించవలసినది.

ప్రభుత్వమువారు రాజకీయబాధితులకు బంజరుభూములను పంచియిచ్చు విధానమునే వ్యవసాయ కూలీలకు, వ్యవసాయ కూలీ పుట్టుకలలో పనిచేయు సేవకులకు బంజరుభూములను యిస్తించుటకు గూడ పలుహరిజనసంఘములను జేర్చుటకు చేయుచున్నదనియు, అట్టి పలుహరిజనసంఘములకు వ్యవసాయకూలీ యూనియన్ తరఫున నమస్కరించి వారినే సభ్యులుగ నామినేటు చేయాలెనని ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించవలసినది.

జిల్లాబోర్డులను నామినేషను చేయు విధానమును ఈకమిటీవారు వ్యతిరేకించుచు పరోక్షపద్ధతి ప్రకారము యెన్నికలు జరుపవలెనని ప్రభుత్వమును కోరుచు, ఒకవేళ లేదని చకిగా యింటరక్టివ్ సీరియస్‌లో నామినేషనుచేయుట అవసరమైనచో ప్రతి జిల్లాబోర్డులో వ్యవసాయ కూలీలకు లేనిన ప్రాతినిధ్యమిచ్చుటకుగాను జిల్లాకు 4 మంది చొప్పున వ్యవసాయకూలీలను నామినేటుచేయవలెనని ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించవలసినది.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

కృష్ణాజిల్లా కలెక్టరు ప్రకటన

మచిలీబందరు, మే 8: జిల్లా కలెక్టరు ఆర్. ఎస్. మలయప్పన్‌గారి దిగువ ప్రకటన చేసిరి:

రాజకీయ బాధితులకు భూములను మంజూరుచేయు సందర్భములో జిల్లాకలెక్టరుతో సహకరించుటకు ఏర్పడిన కృష్ణాజిల్లా అనధికార పలుహరిజనసంఘములు ఈ నెల 24 వ తేదీ ఉదయం 11 గంటలకు చిలకలపూడిలో జిల్లా కలెక్టరాఫీసులో సమావేశమై రాజకీయ బాధితులకు భూములను మంజూరుచేయు విషయములను గురించి చర్చింతురు. అనంతరము అర్హులవలె గడ జిల్లా కలెక్టరాఫీసునుండి త్రిప్పివేయబడిన దరఖాస్తులు ఇంతవరకును తిరిగి విచారణలో కలెక్టరాఫీసుకు పంపబడనివో అట్టి దరఖాస్తులను ఆ తేదీలోగా జిల్లాకలెక్టరుగారికి చేరునట్లు పంపుకొనవలెను. రాజకీయ బాధితులకు భూమి మంజూరు విషయము లేలు వంతవారికు అధికాహారోత్పత్తి స్కీము క్రింద కౌలురేగా మంజూరుచేయబడిన భూములవిూద ఏర్పడైన ధనమును బట్టించుటగాని, అట్టి భూములను సాగుచేయుటగాని, సాగుచేయుటకు ప్రయత్నించుటగాని జరుగకూడదు. అట్లు చేసినచో వెంటనే, రాజోవు పట్టునకువారే బాధ్యులగుదురు.

పంతెన వెంకట్రాజుపై క్రమశిక్షణ చర్య

ప. గో. జిల్లా గ్రామకాంగ్రెస్ సంఘముల ఖండన

పాలకొల్లు, మే 10: కాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ పంతెన వెంకట్రాజు (ఎం. ఎల్. ఏ.) గారిపై రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గము వారు తీసుకొన్న క్రమశిక్షణ చర్య ఆక్షేపణము, అన్యాయము, పార్టీ కక్షలతో కూడుకొన్నదని ఖండించుచు, వెంటనే వారిని ఉపసంహరించుకో వలసినదిగా రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గమును కోరుచూ ఇన్నూరు గ్రామ కాంగ్రెస్ సంఘము వారు మొన్న సమావేశమై తీర్మానించిరి. పశ్చిమపల్లి, పేనుమంట్ర గ్రామ కాంగ్రెస్ సంఘములవారు కూడ సమావేశమై రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గమువారి చర్యను ఖండించుచు తీర్మానించిరి. (స్వ. వి.)

మైసగాల పరగణాలో కాంగ్రెసు వ్యక్తుల హత్య

శ్రీ ప్రకాశం పంతులుగారి ప్రకటన

చెన్నపట్నం, మే 12: కృష్ణాజిల్లా మునగాల పరగణాలోని ప్రముఖ కాంగ్రెసు వాదులైన శ్రీ అర్వి సత్యనారాయణ శ్రీ కొల్లురఘు సత్యనారాయణగార్లను నూరుగురు కమ్యూనిస్టులు అడ్డగించి, అతి దారుణముగ హత్య చేసినారని నిన్నటి 'ఆంధ్రపత్రిక'లో ప్రచురింపబడిన వార్తనుసరించి పూర్తి వివరములు టెలిగ్రాముద్వారా నాకు చేరినవి. గడచిన నెల, 2, 3, 4 తేదీలలో నేను శ్రీ కాళేశ్వరరావు శ్రీ బి. యస్. మూర్తిగార్లతో మునగాల పరగణా ప్రాంతములకు పోయి అచ్చటి విపరీత పరిస్థితులన్నింటిని గమనించి శ్రీ సత్యనారాయణ శ్రీ రఘు సత్యనారాయణగార్లను చూచి మాటలాడియున్నాము. తదుపరి పరిహార్థు పరిస్థితులన్నింటినిగురించి ప్రధానామాత్యులు పండిత నెహ్రూ, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాదుగార్లకున్నూ ఒక సమగ్రమైన రిపోర్టు పంపియున్నాము. ఈప్రాంతములలో తగినంత బందోబస్తు లేకపోవుటచే కమ్యూనిస్టుల దుంపరగులకు హత్యలకు హద్దు లేకుండా ఉన్నది.

యూనియన్ కమ్యూనిస్టులను నిజాము కమ్యూనిస్టులను కూడ స్నేహితులుగ భావించి మనలో కొంతమంది వారిని బలపరచి యుండుటచేత తుదకు విషమ పరిస్థితులు ఇప్పుడు ఉంటేవిధముగ పరిణమించియున్నవి - శ్రీ కాకాని వెంకట్రత్నం గారు (పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) యీ విషయము లన్నింటిని పై అధికారులకు తెలియచేసి సహాయము కోరియున్నారు. కాంగ్రెసువారు - ప్రజలు - కమ్యూనిస్టులుకూడ తెలిసికొనవలసిన ముఖ్యవిషయము ఒకటి ఉన్నది. కమ్యూనిస్టుల దుంపరగులకు అంత్యకాలము సమీపించుచున్నది. అందువలన కాంగ్రెసువారు — ప్రజలు భయమునకు ఏలాటి తావు యివ్వక — కమ్యూనిస్టులను ఎదుర్కొనుటకు - ధైర్యము వహించి - తగిన బందోబస్తులు తమలో తామే చేసికొనవలయును. యూనియన్ ప్రభుత్వపు ప్రధానామాత్యులు నెహ్రూ పండితుడు దక్షిణశాఖ మంత్రియైన సర్దార్ బల్దేవ్ సింగుగారున్నూ తగిన ఏర్పాట్లు చేయుచున్నారు.

సర్దార్ బలదేవుసింగుగారు ఇటీవల కొద్ది రోజులనుంచి చేయుచున్న ఉపన్యాసములన్నిటనే యీ విషయమును ప్రస్తావించగలరు. వారి మాటలే ప్రజలకు కాంగ్రెసు వాదులకు తగినంత స్థైర్యము నివ్వగలవు. గనులు-పనుల శాఖల మంత్రియైన గాడ్గిల్ గారు కూడ హైదరాబాదు వ్యవహారము రెండు మాసములలోగా పరిష్కారమగునని నిన్నటిదినము చెప్పియున్నారు. వారు అంతకంటె ఎక్కువ చెప్పలేరు. కాని ఏవిధముగనైనా సరే కమ్యూనిస్టు దుంపగములు ఇత్తెహాదుల్ ముసల్మానుల దుంపగములు వాలకాలము జరుగగలవని ఎవ్వరు భయపడకూడదు. వారి తిరణము పూర్తిగా మానినది. అతి శీఘ్రకాలములోనే నయమున వినకపోతే భయమున నైనా యీ దుంపగములు అంతరింప చేయబడునని మనము ఆశింపవచ్చును. లింగగిరి, మునగాల వ్యవహారములు కూడ అతి శీఘ్ర కాలములోనే అర్థరుచికరు చేరగలవు. కమ్యూనిస్టులు పరాక్రమ్యము స్థాపించుటకు అవకాశము కలుగునని ఎంతమాత్రము భయపడకూడదు. యువకులందరు కూడ కాంగ్రెసు బావుటాక్రింద సహాయముతో తగిన బందోబస్తు చేసికొని నిరంతరము జాగరూకతతో ఉండవలయునని, ఇదేవిధముగ పరిహార్థు యితర ప్రాంతములలో కూడ నడచుకొనవలయునని యు కోరుచున్నాను.

ప్రభుత్వ విద్యాశాఖ ఉద్యోగులు

సర్వీసులో చేర్చుకొనే పద్ధతిలో మార్పు

మదరాసు, మే 11: ప్రభుత్వ విద్యాశాఖ పబ్లిక్ సర్వీసులకు ఉద్యోగులను యిదివరకు బి. టి. లేక యల్. టి. పట్టములు కలిగి 30 యేండ్లు మించనివారిని చేర్చుకొనవలసి యుండెను. ఆ పద్ధతి వల్ల పరిమితమైన ఉద్యోగులు లభించుట కష్టమైనది. అందువల్ల యిప్పుడు కొత్తగా చేర్చుకొనేవారికి పై పట్టములు ఖండితమనే నియమము తీసివేసి ప్రతిభాశాలురైన పట్టభద్రులయిన వారికి అవకాశ మివ్వవలెనని ప్రభుత్వం పుత్తరువు చేసియున్నది. అట్టివారికి వయస్సు పరిమాణము కూడా 25 యేండ్లకు తగ్గించబడెను. ఈ పుత్తరువు పదవులకు తర్ఫీదు యిచ్చుటకై 46 మందిని సెలెక్టు చేయవలసినదని మదరాసు ప్రభుత్వం పబ్లిక్ సర్వీసు కమిషనును కోరియున్నది. తర్ఫీదు కాలంలో వారలకు రూ 50 ఉపకారవేతనము యివ్వబడును.

ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయరాదు

ఉద్యోగుల సంఘాలకు నియమాలు

మదరాసు, మే 12: మదరాసు ప్రభుత్వమువారు కొద్ద మాసాల క్రింటట జరిగిన ఉద్యోగుల సమ్మెకట్టు ననుసరించి, నాను గజిలెడు ఆఫీసరుల అసోసియేషను మున్నగు సంఘాలకు కొన్ని నియమాలు సూచించిరి. ప్రభుత్వోద్యోగులు కానివారెవ్వరు సదరుసంఘాల కార్యనిర్వాహక వర్గం సభ్యులుగ నుండరాదు. క్రమంగా ఉద్యోగుల యిబ్బందుల గూర్చి విన్నవించుకొనుట కుద్దేశింపబడిన సంఘాలనే ప్రభుత్వం కూడ గుర్తించదు. ఇరువర్గముల ననుసరించినచో ప్రభుత్వం అనుమతి నిరాకరించును. ఇరువర్గములనగా, ప్రభుత్వంపై ద్వేషం ప్రకటించుట, విశ్వాసలేమి, తమ యిబ్బందులగూర్చి పత్రికలలో ప్రకటించుట, సమ్మె చేస్తామని బెదరించుట, సమ్మెచేయుట. ఉద్యోగుల సంఘాలు ఏ రాజకీయపార్టీ సహాయమును తమ యిబ్బందులు తొలగించుట కొరకు పొందరాదు. సమ్మె చేసి కార్యం సాధించుటగాని, చేస్తామని బెదరించుటగాని సంఘనిర్మాణ నిబంధనలలో నుండరాదు. పై వర్గములలో నేది అనుసరించినా ప్రభుత్వానుమతి తొలగించబడును.

నయోజన విద్యాసంస్థలు

నయోజన విద్యావిభాగ వ్యాప్తిని గూర్చిన స్కీము (యిది రకే ప్రకటింపబడింది.) వివరములను స్పష్టీకరించుచు, విద్యామంత్రి అవినాశలింగంగారు, గ్రామములందు నెంపబడు యీ కాలేజీలలో యితర విద్యాసంస్థలందలి శిక్షకులు ఉపాధ్యాయులు తాత్కాలికంగా ఉపన్యాసాలిత్తురనియు, వారు అనుభవంగల పట్టభద్రులయి యుండురనియు, సదరు కాలేజీ రికార్డులు భద్రంగా నుంచి యీ ఉపన్యాసాలు ఏర్పాటు చేయడానికి హయ్యరు ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయులను నియమించురనియు తెలిపిరి. మొదట ప్రకటించిన జి. ఒ. లో దూరపు కాలేజీలు హయ్యరు ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నిర్వహణము నందుండునని ప్రకటింపబడినది.

మతపక్షమును గర్తింపరాదు

శ్రీ అనంతశయనం హెచ్చరిక

చెన్నపట్నం, మే 10: "బిచ్చిన్న మయిపోవుచున్న ముస్లిలీగ్ సమావేశము మద్రాసులో జరుగుటకు మన రాష్ట్ర ప్రభుత్వ మెట్లంగీకరించినదో తెలియకున్నది. పైగా ఈ మతసంస్థ ఇంకనూ పని చేయుచునే యున్నది. శాసన సభలోని ప్రతిపక్ష నాయకుడు జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ హైదరాబాదులో ముస్లిములు చేయుచున్న అపాయిన్యములను ఖండించుచూ ఒక ప్రకటనకూడా చేయలేదు. శాసనసభలో మతపక్ష నాయకులను ప్రభుత్వమువారు గుర్తింపకూడదు. కమ్యూనిస్టులపై చేయుచున్న ఒత్తిడిని మిలేనాయకులపై మరల్చుట మంచిది." అని శ్రీఅనంతశయనం అయ్యంగారు మైలాపూరు వై. యం. ఐ. ఎ. వార్షికోపన్యాసమిచ్చుచు చెప్పిరి. మంత్రి శ్రీ మాధవమీనన్ వార్షికోత్సవమున కధ్యక్షతవహించెను.

శ్రీ సంజీవకామత్, సాంఘికనివేదిక చదివిన తరువాత, శ్రీ అనంతశయనం మాట్లాడుచూ అందరూ నెహ్రూప్రభుత్వమును బలపరచవలెననిరి. ప్రతి యువకుడును సైనికశిక్షణము పొంది రానున్న యుద్ధములో భారతదేశరక్షణమును నిలబెట్టుటకు సిద్ధముగా నుండవలెను. కమ్యూనిస్టుల వలలో పడకుండగ, మతరిత్యేషములను దరిచేరనీయక, దేవసేవచేయుట అవసరమని అనంతశయనంగారు నిరి. ఉత్తరాదిన, దాక్షిణాత్యుల కపచారములు జరుగుచున్న పని కొందరు చేయు దుష్ప్రచారమును శ్రీ అనంతశయనం ఖండించెను. కేంద్ర మంత్రులు సమైక్యముయిన భారతమును నిర్మింపకృతనిశ్చయులైయున్నారు. రాష్ట్రప్రభుత్వమువారు హైదరాబాదు విషయములో తాము చేయగలిగినది చేయుటలేదని శ్రీ అయ్యంగారనిరి.

స్థానికసంస్థలు మునిసిపాలిటీల సభలు

మదరాసు మే 10: బోర్డులబోర్డులును మునిసిపాలిటీల ప్రతినిధుల ప్రాంతీయసభలు బెజవాడలో నొకటి మధురలో నొకటి ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిరి. బెజవాడ సభ జూను 10, 11, 12 తేదీలందు జరుగును. మంత్రి కె. చంద్రమౌళిగారు ప్రారంభోపన్యాసము నొసంగదరు. మధురసభ ప్రారంభోత్సవం జరిపెదరు.

శ్రీ యం. కె. వి. రెడ్డి

చెన్నపట్నము, మే 10: మే 17 నాటి నుంచి హ్యారిసన్‌లో జరుగనున్న అంతర్జాతీయ వ్యవసాయికోత్పత్తివారుల మహాసభకు పోవుచున్న భారతప్రతినిధి బృందములో శ్రీ యం. కె. వి. రెడ్డిగారు చేర్చబడిరి. నిన్న సాయంత్రము శ్రీ రెడ్డిగారికి వారిమిత్రులు విందుకార్యాలయములో అల్పాహారమిచ్చిరి.



18" హార్సు టైమర్
నికెల్ సిల్వర్ కేసు
సెకండ్సులో ఐదవ వంతులు .... రు. 67
సెకండ్సులో పదవ వంతులు .... రు. 70

18" స్ప్లిట్ సెకండ్
రెండు ఇండిపెండెంటు స్టాప్టు, స్టాప్ వాచ్ అక్షరములలో సహా
నికెల్ సిల్వర్ కేసు .... రు. 160

"వెస్టెండ్" ప్రదేశాలలో నిర్మాణమైన యీ వాచీలు మిలటరివారు, ఇంజనీర్లు, స్పోర్ట్సుమెన్, ఇంకను కాలగతిని జాగ్రత్తగ పరిశీలించు అనేకమంది అవసరములను పూర్తిగ తీర్చగలవు. "హార్సు టైమర్", నిమిషములు, సెకండ్లు, సెకండ్లలో 5 వ లేక 10 వ వంతులు తెలుపును, "స్ప్లిట్ సెకండ్" కు గల రెండు వేర్వేరుముళ్ళు, రెండు ప్రత్యేక టైమింగుల తెలుపును. రెండురకములు నిక్కచ్చిగా వాటి ప్రత్యేకపనులను నిర్వహించును. దీర్ఘకాలపు మన్నికకు అవి నమ్మకమైనవి.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

కొనటలోను ఉచితము! కొనటలోను ఉచితము!!

ఒరిజినల్ రంగూన్ వెంకటేశ డైమండ్లు అండ్ బేబీ స్పెషల్ డైమండ్లు

కాంతికి ప్రసిద్ధమైనవి

అందరు మరాఠా వర్తకులవద్ద దొరకును.

ప్రొప్రయిటరు:—వి. నంబినాయుడు,
మరాఠా మర్చెంటు, పెద్ద బజారు - తిరుచినాపల్లి.

N. B:—జాబులు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయవలయును.

(ESTD: 1907)



అనుమతి పొందిన మూలధనము	....	....	రు 1,00,00,000
చందాచేయబడిన మూలధనము	....	....	రు 72,00,000
పిలువబడి, చెల్లించబడిన మూలధనము	....	....	రు 53,00,000
రిజర్వు ఫండు	....	....	రు 62,00,000

ఈ హెడ్డాఫీసులోను, దక్షిణ ఇండియాలో గల యీ వ్యాపారమొక్క బ్రాంచీలలోను, మూడుమొదలు నాలుగుమాసములవరకు రు 10,000/- అంతకు పైమొత్తములపు దిగువ వడ్డీరేట్ల ప్రకారము సీజన్ డిపాజిట్లు తీసుకొనబడును:-

3 నెలలకు సాలుకు 2¼% | 4 నెలలకు సాలుకు 2½%

ఈ విధముగా తీసుకోబడిన డిపాజిట్లు 30 సెప్టెంబరు 48 తర్వాత నిలవయుండనీయబడవు.

(బోర్డువారి అనుమతిని)
ఎన్. గోపాలఅయ్యర్. కార్యదర్శి.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్డాఫీసు : మదరాసు

దోషరహితమైన దంతములకు

రాత్రి మెరిగినంతవరకు దంతనాళక అమ్లములను నశింపచేయు వాటిలో మిక్కిలి శ్రేష్ఠమైనది మిల్క్ ఆఫ్ మగ్నీషియా ఫిలిప్సు టూత్ పేస్టులో అసలైన మిల్క్ ఆఫ్ మగ్నీషియా 75% కు పైన వున్నది. ఫిలిప్సు పళ్ళను తెల్లగా నిగనిగలాడునట్లు పరిశుభ్రపరచి, పళ్ళకు, చిగుళ్ళకును పరిపూర్ణ రక్షణ మిచ్చును. ఫిలిప్సులో మాత్రమే అసలైన మిల్క్ ఆఫ్ మగ్నీషియా ఉన్నది గనుక ఫిలిప్సు మాత్రమే పరిపూర్ణరక్షణ మివ్వగలదు.



ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మగ్నీషియా టూత్ పేస్టు